# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

మంగళవారం | 14 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 11




## పోడు భూముల పట్టాల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలి

### – జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం, ఫిబ్రవరి 13 (మనం బ్యూరో) :** పోడు భూముల పట్టాల జారీకి చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి తహశీల్దార్లు, ఎంపిడివో లు, ఎఫ్ఆర్వో లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోడు భూముల పట్టాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోడు భూముల పట్టాల విషయమై ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దరఖాస్తుల క్షేత్ర పరిశీలనచేసి, సర్వే ప్రక్రియ పూర్తి చేసినందుకు కలెక్టర్ అధికారులను అభినందించారు. పట్టాల పై ఇంటిపేరు, పేర్లలో ఒత్తులు, పొల్లులు, అచ్చు తప్పులు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని ఆయన అన్నారు. సింగరేణి, సత్తుపల్లి, కొణిజేర్ల, కామేపల్లి, పెనుబల్లి, రఘునాథపాలెం మండలాల్లో ఎక్కువ సంఖ్యలో 11లో...

# రేవంత్‌రెడ్డికి ఘనస్వాగతం

**– హాథ్ సే హాథ్ జోడోయాత్రకి బ్రహ్మరథం పట్టిన మణుగూరు ప్రజలు**

**– పాదయాత్రలో పాల్గొన్న అశ్వాపురం సిపిఐ నాయకులు**





**మణుగూరు, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ నిర్వహించిన కన్యాకుమారి నుండి కాశ్మీర్ భారత్ జూడో యాత్రను పూర్తి చేసిన రాహుల్ గాంధీ తదుపరి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి నిర్వహించ తలపెట్టిన హాథ్ సే హాథ్ జోడయాత్ర ఈనెల ఆరవ తేదీ నుండి పాదయాత్ర జరుగుతున్న విషయం ప్రజలందరికీ విధితమే యాత్రలో భాగంగా 12వ తారీఖున పినపాక నియోజకవర్గం లో అడుగుపెట్టిన పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి నియోజకవర్గానికి సంబంధించిన నాయకులు ,కార్యకర్తలు, కాంగ్రెస్ ఓటు బ్యాంకు అధికంగా ఉన్న పినపాక నియోజకవర్గం ప్రజలు బ్రహ్మరథం పట్టారు . అశ్వాపురం గొల్లగూడెం నందు బస చేసిన తర్వాత రోజు యాత్రలో భాగంగా పినపాక నియోజకవర్గం మండల కేంద్రం అయిన మణుగూరు చేరుకొన్నారు . రేవంత్ రెడ్డి తలపెట్టిన హాథ్ సే హాథ్ జోడోయాత్ర కు అశేష జన వాహిని హాజరయ్యారు. తదుపరి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రైతులకు, కార్మికులకు, నిరుద్యోగులు , ప్రజలకు భరోసా ఇస్తూ రానున్న ఎన్నికల్లో ప్రజలందరి ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ గెలుపొంది ప్రతి ఒక్కరికి మంచి జరిగే విధంగా విధివిధానాలను పాటిస్తూ నియోజకవర్గ ప్రజలందరికీ ధైర్యాన్ని నింపారు. పినపాక నియోజకవర్గం మండల అయిన మణుగూరు నందు కాంగ్రెస్ జెండా పెట్టుకొని గెలిచిన రేగా కాంతారావు అప్పటి కాంగ్రెస్ పార్టీ ఆఫీసుగా ఉన్న కార్యాలయాన్ని ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీలో చేరి పదవులను అనుభవిస్తున్న కాంతారావు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కబ్జా చేశారు ఇకనైనా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని వదిలి వెళ్లాల్సిందిగా తను సూచించారు. అయిన కేంద్ర ప్రభుత్వమే కానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ బిజెపి, బి ఆర్ఎస్ వారు కొత్తగా చేసింది ఏమీ లేదు రాష్ట్రంలో వైఎస్ 11లో...

## భారీగా గంజాయి పట్టివేత

### రూ.కోటిన్నరకు పైగా విలువ

### ఖమ్మం, కొత్తగూడెంలో పట్టుకున్న పోలీసులు



**ఖమ్మం, ఫిబ్రవరి 13(మనం బ్యూరో) :** ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెంలో భారీగా గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. దీని విలువ సుమారు కోటిన్నరకు పైగా ఉంటుందని పోలీసులు తెలిపారు. ఖమ్మంలో ఇద్దరు నిందితులను, వారు తరలిస్తున్న సుమారు రూ. 62 లక్షల విలువ గల 401 కిలోల గంజాయిని, డీసీఎం వ్యాన్ ఎంహెచ్ 08 హెచ్ 1336 నెంబరు గల వాహనాన్ని స్వాధీన పరంచుకొని నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ తెలిపారు. కొత్తగూడెంలో సుమారు 97,60,000/- రూపాయల విలువ కలిగిన 488 కేజీల ప్రభుత్వనిషేధిత గంజాయిని తరలిస్తున్నట్లుగా గుర్తించడం జరిగిందని ఎస్ పి డాక్టర్ వినీత్ జి తెలిపారు. ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు 11 కేసులలో 32 మందిని అరెస్టు చేసి 1.3 టన్నుల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

వార్తా కథనాలు 2లో...

## అభివృద్ధికి ఆమడదూరంలో పంచాయతీలు



గ్రామాల్లో డ్రయినేజీ అస్తవ్యస్థం

ఎండిపోయిన పల్లె ప్రకృతి నర్సరీ వనాలు

గ్రామాల్లో సేకరించని తడిచెత్త పొడి చెత్త

అటు వైపు తొంగి చూడని అధికారులు

వివరాలు9లో..

# ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

## – జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్





**ఖమ్మం, ఫిబ్రవరి 13 (మనం బ్యూరో) :** ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయల భవనసముదాయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి 'గ్రీవెన్స్ డే' కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి, సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశాలిస్తూ, దరఖాస్తులను ఫార్వార్డ్ చేశారు. ఈ సందర్భంగా రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంకు చెందిన గుమ్మా వెంకటరామనర్సయ్య తాను వికలాంగుడనని తన తండ్రి గారు అయినటువంటి గుమ్మా కృష్ణయ్య, యస్.యస్.పి కల్లూరు డివిజన్ నందు లస్కర్ గా విధులు నిర్వహించి పదవి వరమణ పొందారని పింఛను పొందుతూ తేది. 12-1-2019 లో మరణించారని తన తల్లి గారు కూడా 2010లోనే మరణించారని తన తండ్రిగారి ఫించను పుస్తకములో తన పేరు నమోదు చేయడం జరిగినదని ప్రభుత్వ మార్గదర్శణాల కనుగుణంగా తన తండ్రిగారి పిన్షన్ వికలాంగుడనైన తనకు ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు తగు చర్యకై ఎన్.ఎస్.యల్.బిసి అధికారికి సూచించారు. ఖమ్మం అర్బన్ మండలం పుట్టకోట గ్రామంకు చెందిన కాళ్ళ సూర్యనారాయణ తనకు వెలుగుమట్ల రెవెన్యూ సర్వేనెం. 4/అ/1లో 5.27 గుంటల వ్యవసాయ భూమి కలదని అట్టి భూమికి పట్టాదారు పాసుపుస్తకము మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును విచారణ చేసి తగు చర్యకై ఖమ్మం అర్బన్ తహశీల్దారును ఆదేశించారు. పెనుబల్లి మండలం అడవి మల్లెల గ్రామ సర్పంచ్ మందడపు అశోక్ కుమార్ అడవి మల్లెల గ్రామం సర్వేనెం. 1లో సన్న, చిన్నకారు రైతులకు సాగులో ఉండి నేటికి పట్టాదారు పాసు పుస్తకాలు అందలేదని వారికి ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలు అందడంలేదని అట్టి భూ సమస్యలను పరిష్కరించి పాసు పుస్తకాలు మంజూరు చేయించగలరని సమర్పించిన దరఖాస్తును విచారణ చేసి సమస్యకు సంబంధించి నివేదిక సమర్పించాల్సిందిగా పెనుబల్లి మండల తహశీల్దారును ఆదేశించారు. ఎర్రుపాలెం మండలం పెద్ద గోపవరం గ్రామంకు చెందిన రైతులు సర్వేనెం. 402లో 50 మందికి ఎకరం, అర ఎకరం చొప్పున భూమిని ప్రభుత్వం వారు అందించడం జరిగినదని గత 35 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తున్నామని వాటికి పానుపుస్తకములు మంజూరు. చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యకై ధరని అధికారి, ఎర్రుపాలెం తహశీల్దారును. కలెక్టర్ ఆదేశించారు, మధిర మండలం సిరిపురం గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు తమ గ్రామం సిరపురంలో య.14-21 కుంటల భూమిలో స్మశాన వాటిక ఉందని అట్టి స్మశాన వాటికను సర్వే చేయించి హద్దులు. నిర్ణయించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యకై మధిర తహశీల్దారును ఆదేశించారు. కూసుమంచి మండలం పాలేరు గ్రామంకు చెందిన కందుల వీరబాబు తన తండ్రి పెద్ద వెంకన్న 2019వ సంవత్సరంలో రోడ్డు ప్రమాదంలో మరణించినారని, ఆపద్భాందు పథంకు కోసం దరఖాస్తు చేయడం జరిగిన దని ఆపద్మాందు పథకంను అందించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్యకై జిల్లా రెవెన్యూ అధికారికి కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్లు. స్నేహలత మొగిలి, ఎన్. మధు సూదన్, అధికారులు, 'గ్రీవెన్స్ డే' లో పాల్గొన్నారు.

# రూ. 97.60 లక్షల విలువైన గంజాయి పట్టివేత

### – రెండు ఇన్నోవా కార్లు 488 కిలోల గంజాయి స్వాధీనం
### – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి



**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 13 (మనం ప్రతినిధి) :** 97 లక్షల 60 వేల రూపాయల విలువ గల ప్రభుత్వ నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకుని ఇరువురు వ్యక్తులను అరెస్టు చేసి రెండు ఇన్నోవా కార్లను స్వాధీనం చేసుకున్నట్టు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి సోమవారం మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు సిసిఎస్ పోలీసులు, భద్రాచలం పోలీసులు తమ సిబ్బందితో కలిసి భద్రాచలం ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా బస్టాండ్ వైపు నుండి భద్రాచలం బ్రిడ్జి నైపుగా వస్తున్న రెండు ఇన్నోవా వాహనాల నుండి, పోలీసు వారిని చూసి ఇద్దరు డ్రైవర్లు వాహనాలను వదిలేసి పారిపోతుండగా గమనించి వారిని వెంబడించి పట్టుకుని విచారించడం జరిగిందని, అనంతరం ఎపి 29 బిఆర్ 1116 మరియు ఎపి 9 ఎజెడ్ 9868 అను నంబర్లు కలిగిన ఇన్నోవా వాహనాలను తనిఖీ చేయగా సుమారుగా 97,60,000/- రూపాయల విలువ కలిగిన 488 కేజీల ప్రభుత్వనిషేధిత గంజాయిని తరలిస్తున్నట్లుగా గుర్తించడం జరిగిందని ఎస్ పి డాక్టర్ వినీత్ జి తెలిపారు. పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను విచారించగా ఒకరు సారపాక తాళ్లగొమ్మురు, గ్రామానికి చెందిన డి.శివశంకర్ రెడ్డి, మరొకరు సారపాక మజీద్ కాలనీకు చెందిన కలిపి నాగేంద్రబాబు అని తమ వివరాలను తెలియచేసినట్లు ఎస్పీ తెలిపారు. ఆంధ్రప్రదేశ్-ఒడిసా సరిహద్దు పరిసర ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుండి నిషేధిత గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్ర రాష్ట్రం జహీరాబాద్ కు చెందిన అమర్ అనే వ్యక్తి కి అమ్మడానికి తరలిస్తున్నట్లు వీరిరువురు అంగీకరించారు. ముఖ్య నిందితుడైన శివశంకర్ రెడ్డి మూడు కేసులలో ఉన్నాడని, అయినాఅతని ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో అతనిపై పీడి యాక్ట్ నమోదుకు ప్రతిపాదన చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. గతంలో కూడా పలుమార్లు శివశంకర్ రెడ్డి నిషేధిత గంజాయిని ఆంధ్రా-ఒడిస్సాసరిహద్దు నుండి కొనుగోలు చేసి అక్రమంగా తరలించి జహీరాబాద్ కు చెందిన అమర్ మరియు ఆదిత్య కు అమ్మి అక్రమంగా డబ్బులు సంపాదించినట్లు విచారణలో తేలిందని ఎస్పీ తెలిపారు. అనంతరం పట్టుబడిన వీరి వద్ద నుండి 228 ప్యాకెట్లలోని 488 కేజీల గంజాయిని, రెండు ఇన్నోవా కార్లను, ఒక మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకుని వారిని అరెస్ట్ చేసిరిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఇప్పటి వరకు గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన 18 మంది వ్యక్తులపై పీడీ యాక్టునునమోదు చేయడం జరిగిందని, జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు భద్రాచలం ఎఎస్పీ మరియుసీసీఎస్ పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు 11 కేసులలో 32 మందిని అరెస్టు చేసి 1.3 టన్నుల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్పీ తెలిపారు. యువత భవిష్యత్తు కోసం ప్రభుత్వం గంజాయి అక్రమ రవాణాను అరికట్టడానికి పటిష్టమైన చర్యలు చేపడుతోందని, ఇందులో భాగంగానే గంజాయి అక్రమ రవాణాదారులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం.జరిగిందని, ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గంజాయిను అక్రమంగా తరలించాలని చూసినా, వారికి ఆర్థికంగా సహకరించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, వ్యవహారశైలిపై ఎప్పటికప్పుడు గమనిస్తూఉండాలని, తమ పిల్లలు మాదకద్రవ్యాలకు అలవాటు పడినట్లుగా తెలిస్తే పోలీసువారికి సమాచారం ఇస్తే వారికిసాధారణ కౌన్సిలింగ్ నిర్వహించి వారి ఉజ్వల భవిష్యత్తు కోసం దిశానిర్దేశం ఇవ్వడం జరుగుతుందని ఎస్పీ డాక్టర్ వినీత్ జి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు అరెస్ట్

### – రూ. 60 లక్షల విలువ గల 401 కిలోల ఎండు పొడి గంజాయి,



**ఖమ్మం, ఫిబ్రవరి 13 (మనం బ్యూరో) :** గంజాయి స్మగ్లర్ల అక్రమ రవాణాను పసిగట్టిన ఖమ్మం టూ టౌన్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సోమవారం మీడియా సమావేశంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఖమ్మం ఏసీపీ గణేష్ ఆధ్వర్యంలో ఖమ్మం టూ టౌన్ సీఐ శ్రీధర్ తన సిబ్బందితో నగరంలోని వైరా నుండి సూర్యాపేట వెళ్ళు రహదారిలో టేకులపల్లి బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖటప్నం దగ్గర నుండి మహారాష్ట్రలోని అకోలా పట్టణానికి గంజాయి తరలిస్తూ ఉన్న డీసీఎంలో నిల్వ ఉంచిన గంజాయి లోడు పట్టుకున్నట్లు తెలిపారు. ఇద్దరు నిందితులను, వారు తరలిస్తున్న సుమారు రూ. 62 లక్షల విలువ గల 401 కిలోల గంజాయిని, డీసీఎం వ్యాన్ ఎంహెచ్ 08 హెచ్ 1336 నెంబరు గల వాహనాన్ని స్వాధీనపరుచుకొని నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితులు ఇట్టి గంజాయిని ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం నుండి మహారాష్ట్రలోని అకోల పట్టణానికి తరలిస్తుండగా వెల్లడించారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సరిహద్దుల మీదుగా గంజాయి అక్రమ రవాణాలను నియంత్రించేందకు భాగంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పకడ్బందీ చర్యలు చేపట్టి గంజాయి తరలింపు మూలాలను పసిగట్టే పనిలో ఉన్నాయని తెలిపారు.

**నిందితులు :** షేక్ ఆసిఫ్, తండ్రి : షేక్ రహీం, వయస్సు 27 సంవత్సరాలు, ముస్లిం, కూలీ పని, నివాసం : ఇస్లాంపుర, పాతబస్తీ, అకోల. సాజిద్ హమ్మద్ ఖాన్, తండ్రి : మోబిన్ అహ్మద్ ఖాన్, వయస్సు 50 సంవత్సరాలు, వృత్తి : డ్రైవర్, నివాసం, కిటికీపుర, జావలి కిటికీపుర, అకోల.

పరారీలో రాహుల్ (మీడియేటర్), ప్రసాద్ (మీడియేటర్), శ్రీనివాసరావు (మీడియేటర్), మహేష్ (మీడియేటర్), గణేష్ (సప్లయర్), రమణ (సప్లయర్) , రిసీవర్లు మహేష్, సమీర్ ఉన్నారు. నిందితులను పట్టుకున్న ఖమ్మం టూ టౌన్ పోలీసులను పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అభినందించారు.

# 'ఇల్లందు'ను రెక్కలు తెగిన పక్షిగా మార్చిన కేసీఆర్

- ఎర్ర జెండా పార్టీల గెలుపుని విచ్ఛిన్నం చేయడానికి ఇల్లందు నైసర్గిక స్వరూపాన్ని మార్చిన రాష్ట్ర ప్రభుత్వం
- ఇల్లందు రెవెన్యూ డివిజన్, కొమరారం మండల సాధనే లక్ష్యంగా పోరాట రూపాలను మారుస్తాం...

– కొమరారం ఎంపీటీసీ అజ్మీరా బిచ్చ





**ఇల్లందు, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** ఇల్లందు మండలం కొమరారం పంచాయతీని మండల కేంద్రంగా ప్రకటించాలని గత 13 రోజుల నుండి కొనసాగుతున్న నిరాహార దీక్ష ఈ దీక్ష కేంద్రం నుండి కొమరారం ఎంపీటీసీ అజ్మీర బిచ్చ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వారు తెలిపిన వివరాల ప్రకారం. ఆంధ్ర తెలంగాణ విడిపోయిన సందర్భంలో తెలంగాణలో కొత్త జిల్లాలను ఏర్పాటుచేసే ప్రక్రియలో భాగంగా ఇల్లందు డివిజన్ ను రెక్కలు తెగిన పక్షుల తయారు చేసింది రాష్ట్ర ప్రభుత్వం, గుండాల, ఆళ్లపల్లి, మండలాలను పినపాకలో, కలిపి. గార్ల, బయ్యారాలను, మహబూబాబాద్ లో కలిపి. కారేపల్లి, కామేపల్లి, లో ఖమ్మంలో కలిపి. టేకులపల్లి, ని కొత్తగూడెంలో కలిపి. ఇల్లందులు నిర్జీవంగా నిలబెట్టిన ఘనత కేసీఆర్ దేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లందు నియోజకవర్గం రాజకీయపరంగా ఎర్రజెండా పార్టీ కొన్నేళ్లుగా ఎమ్మెల్యేగా గెలుస్తున్న తరుణంలో ఇల్లందు నైసర్గిక స్వరూపాన్ని నామరూపాలు లేకుండా చేసి ఇల్లందు డివిజన్ ను కాలగర్భంలో కలిపే కుట్ర చేసిన ఘనత సీఎం కేసీఆర్ అని వారు విమర్శించారు. ఇప్పటికైనా కొన ఊపిరితో ఉన్న ఇల్లందు ను డివిజన్ గా కొమరారం కేంద్రంగా నూతన మండల ఇల్లెందును రెవెన్యూ డివిజన్ చేయాలనే డిమాండ్ తో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి ఒకటో తారీకు నుండి రిలే నిరాహార దీక్ష లు 13వ రోజుకుచేరుకున్నాయి. పాలకులు ప్రజల డిమాండ్ ను పెడచెవిన పెడుతున్నారని ఆదివాసీ గిరిజన పేద ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం తుంగలో తొక్కుతుందని ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష అయిన నూతన మండల ఇల్లందు రెవిన్యూ డివిజన్ఏర్పాట అయ్యేంతవరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.ఈ మండల సాధన ఉద్యమంలో పార్టీలకు జెండాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు అన్ని వర్గాల ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఇప్పటివరకు జరిగిన దీక్షలకు ప్రభుత్వ ఉద్యోగస్తులు ఉపాధ్యాయులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశా వర్కర్లు పశువైద్యశాల సిబ్బంది అంగన్వాడీ టీచర్లు విద్యుత్తు డిపార్ట్మెంట్ అధికారులు వ్యాపారస్తులు జిసిసి సిబ్బంది ఉపాధి హామీ ఎఫ్ఎలు ఆటో యజమానులు ట్రాక్టర్ యజమానులు విద్యార్థులు రైతులు యువకులు ఇంకా అశేష ప్రజానీకం తమ మద్దతును తెలియజేసి ఈ ఉద్యమాన్ని నడిపిస్తున్నారన్నారు వారికి ఈ సందర్భంగా ఉద్యమాభి వందనాలు తెలియజేశారు. ఈ పోరాట ఫలితంగా చివరి రోజు అసెంబ్లీలో స్థానిక ఎమ్మెల్యే ఇల్లందు రెవెన్యూ డివిజన్ కొమరారం బోడు మండలాల కావాలనే విషయాన్ని అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లారు అయినా ప్రభుత్వం స్పందించక పోతే పోరాట రూపాలు మార్చి ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు.13వ రోజు దీక్షలో కూర్చున్న వారు బాధావతు లచ్చ . భూక్య భీమగారు. బోడా వెంకన్న . బాధావత్ మంజ్య . భూక్య కాసన్న .అజ్మీర కోట గ .బొల్లం లింగయ్య .బొల్లం వెంకట నారాయణ .కోడి కృష్ణ గారు .బుర్ర లక్ష్మయ్య గారు. దీక్షలలో కూర్చున్నారు.13వ రోజు దీక్షలను ప్రారంభించిన కొమరారం ఎంపీటీసీ అజ్మీర్ బిచా .వార్డ్ మెంబర్స్ ఎలుగు శాంతరావు .బుక్య పాషా . ప్రజాపంథా ప్రాంతీయ కమిటీ నాయకులు మలిపెద్ది జాను బాబు .బుర్ర రాఘవులు . అలవాల కోటేశ్వరరావు . అజ్మీర రాంజీ .పోచారం వ్యాపారస్తులు దాసరి వెంకన్న . ఇందలతండ స్కూల్,హెచ్ఎంసత్యం .కొమరారం గ్రామస్తులు రాగి లక్ష్మీనారాయణ .గుగులోతు కిషన్ . రాగి మోహనా చారి .విద్యుత్ డిపార్ట్మెంట్ నుంచి భూక్యమోతిరం .కాలనీ తండా గ్రామస్తులు భూక్య శంకర్ .ఇంకా తదితరులు పాల్గొని దీక్షలో కూర్చున్న వారికి పూలమాలలు వేసి 13వ రోజు దీక్షలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమరారం సర్పంచ్ నాళీ కృష్ణవేణి గారు, ప్రజాపంథా కొమరం గ్రామ కార్యదర్శి వాంకూడా శంకర్ . పి వై ఎల్ జిల్లా నాయకులు దేవా .సిపిఐ ఎంఎల్ ప్రజాపందా డివిజన్ నాయకులు కుమార్ అన్న ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి లక్ష్య సాధనకు 47 రోజులు కీలకం

## – ప్రతీ రోజూ 2.3 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలి
## – సింగరేణి కోల్ మైన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జే.అల్విన్

**సింగరేణి కొత్తగూడెం, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** సోమవారం రోజు హైదరాబాదులోని సింగరేణి భవన్ లో ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సింగరేణి కోల్ మైన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జే అల్విన్ మాట్లాడుతూ 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలన్నారు. ఏరియా జీఎంలకు డైరెక్టర్ల సింగరేణి కాలరీస్ ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన కోసం ప్రతీ రోజూ 2.3 లక్షల టన్నులకు తగ్గకుండా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని, ఇందుకోసం ఏరియా జీఎంలు ప్రణాళికాబద్ధంగా నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని సంస్థ డైరెక్టర్లు ఎన్.బలరామ్(ఫైనాన్స్, పర్సనల్) డి.సత్యనారాయణరావు(ఈ అండ్ ఎం), ఎన్.వి.కె.శ్రీనివాస్(ఆపరేషన్స్), జి.వెంకటేశ్వరరెడ్డి (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంకా మిగిలి ఉన్న 47 రోజుల్లో ప్రతీ నిమిషం అత్యంత కీలకమని, ప్రతీ షిఫ్టు వారీగా రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి సాధించడం ద్వారా ఈ ఏడాది సింగరేణి చరిత్రలో అత్యధిక బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపు, టర్నోవర్ ను సాధించవచ్చన్నారు. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ .శ్రీధర్ ఆదేశాల మేరకు సంస్థ డైరెక్టర్లు కొత్తగూడెం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. రోజుకు 2.30 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేయడానికి అన్ని అవకాశాలు ఉన్నాయని డైరెక్టర్లు పేర్కొన్నారు. ఓవర్ బర్డెన్ తొలగింపు కాంట్రాక్టులు అన్ని సమకూర్చడం జరిగిందని, ఈ నేపథ్యంలో ఏరియాల వారీగా ప్రతీ జీఎం ఆధ్వర్యంలో ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లు, మేనేజర్లతో సమీక్షలు నిర్వహించుకొని రోజుకు 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తీసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యాలు చేరుకోవడం ద్వారా గనుల్లో బొగ్గు వెలికితీతకు అవకాశాలు మెరుగవుతాయన్నారు. బొగ్గు రవాణాకు కీలకమైన సీహెచ్పీల మెయింటెన్సు ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని, ఇబ్బందులు ఏవైనా ఉంటే సత్వరమే పరిష్కరించుకోవాలన్నారు. సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్) జె.అల్విన్ మాట్లాడుతూ.. ఉత్పత్తితోపాటు నాణ్యతపైనా దృష్టి సారించాలని పేర్కొన్నారు. అంతకుముందు సమీక్షా సమావేశానికి జీఎం(కో ఆర్డినేషన్) ఎం.సురేశ్ స్వాగతం పలుకుతూ.. ఏరియాల వారీగా ఈ ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఉత్పత్తి, రవాణా వివరాలను, మిగిలి ఉన్న 47 రోజుల్లో సాధించాల్సిన లక్ష్యాలను వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో భూపాలపల్లి నుంచి అడ్వైజర్(మైనింగ్) డి.ఎన్ ప్రసాద్, జీఎం(సీపీపీ) సీహెచ్ నరసింహారావు, కార్పోరేట్ జీఎంలు, అన్ని ఏరియాల జీఎంలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.



# ఆర్థిక అక్షరాస్యతపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

## – జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం, ఫిబ్రవరి 13 (మనం బ్యూరో) :** ఆర్థిక అక్షరాస్యతపై ప్రజల్లో అవగాహన కల్పించి, చైతన్యం తేవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను పురస్కరించుకుని భారతీయ రిజర్వ్ బ్యాంక్ రూపొందించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 13 నుండి 17 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్యానర్లు, పోస్టర్లను అన్ని బ్యాంకుల బ్రాంచుల్లో, శిక్షణా కేంద్రాల్లో ప్రదర్శించి విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

# బాధితులు ఇచ్చిన ఫిర్యాదులపై విచారణ చేపట్టి సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

## – పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్



**ఖమ్మం, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** బాధితులు తమ సమస్యలపై ఇచ్చిన ఫిర్యాదులపై విచారణ చేపట్టి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ సందర్భంగా వివిధ సమస్యల పై వచ్చిన ఫిర్యాదులపై సిపి స్వీకరించి పరిశీలించి బాధితులతో మాట్లాడారు. బాధితుల ఫిర్యాదులపై తక్షణ చర్యల నిమిత్తం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ రోజు వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలు, కుటుంబ తగాదాలకు,ఇతర ఫిర్యాదులు వరకు వచ్చాయి. ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సూచించారు.

# సీపిని మర్యాద పూర్వకంగా కలిసిన కల్లూరు ఏసీపీ



**ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** కల్లూరు ఏసీపీ కార్యాలయంలో శనివారం ఏసీపీగా బి. రామానుజం భాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి



**ఏన్కూరు, ఫిబ్రవరి 13 (మనం న్యూస్):** శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని హిమాంనగర్ గ్రామంలో ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు గుగులోతు రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్, జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లంబాడీల ఆరాధ్యదైవమైన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతిని ఫిబ్రవరి 15వ తారీకున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూక్య భీముడు నాయక్, భూక్య కిషన్ నాయక్, గుగులోతు లక్ష్మణ్ నాయక్, భూక్య శీను నాయక్, గుగులోతు లక్ష్మణ్ నాయక్, లకావత్ నవీన్ నాయక్, లకావత్ వీరన్న నాయక్, భూక్య ఉనికి బాయి, రమా బాయి, కృష్ణ నాయక్, శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు, డ్రైన్లకు ఎంపీ ల్యాడ్స్ నిధులు

**– సత్తుపల్లి నియోజకవర్గానికి రూ.40 లక్షలు**
**– సామాజిక వర్గాల వారీగా నిధులు మంజూరు**
**– అభివృద్ధిలో పట్టణాలతో పోటీ పడుతున్న గ్రామాలు**
**– బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు**



**ఖమ్మం, ఫిబ్రవరి 13 (మనం బ్యూరో)** : ఖమ్మం జిల్లాలోని గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి పెద్ద ఎత్తున ఎంపీ ల్యాడ్స్ నిధులు కేటాయిస్తున్నట్లు బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీ ల్యాడ్స్ నిధుల కేటాయింపులో అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యత కల్పించి,నిధులు మంజూరు చేయడం జరుగుతుందని నామ తెలిపారు. తాజాగా సత్తుపల్లి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేసిన విజ్ఞప్తి, వినతి మేరకు నాలుగు మండలాలకు ఆరు సీసీ రోడ్లు, రెండు మురుగు కాల్వల నిర్మాణానికి రూ 40 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. సత్తుపల్లి మున్సిపాలిటీకి రూ.20 లక్షలు, పెనుబల్లి మండలానికి రూ. 10 లక్షలు, తల్లాడ, వేంసూరు మండలాలకు చెరో రూ. 5 లక్షలు చొప్పున నిధులు మంజూరు చేశామని నామ తెలిపారు. వాటిలో 5 సీసీ రోడ్లు ఎస్సీ సామాజిక వర్గానికి మంజూరు చేయగా రెండు జనరల్, ఒకటి బీసీ సామాజిక వర్గానికి కేటాయించామని చెప్పారు.

సీఎం కేసీఆర్ నేతృత్వంలో గ్రామాలు అన్ని విధాలుగా సమగ్రామాభివృద్ధిని సాధిస్తున్నాయని, ఇప్పుడు ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు ఉన్నాయని, తద్వారా అన్ని ప్రాంతాలు వేగంగా అభివృద్ధిని సాధిస్తూ శరవేగంగా దూసుకు పోతున్నాయని అన్నారు. పల్లెలే ప్రగతికి సోపానాలని, అందు కోసం సీఎం కేసీఆర్ గ్రామాభ్యుదయానికి అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నారని అన్నారు. నేడు ప్రతి గ్రామం పట్టణాలతో పోటీ పడుతూ ప్రగతిని సాధిస్తున్నాయని నామ పేర్కొన్నారు.

# పొంగులేటి వర్గీయుల భారీ బైక్ ర్యాలీ

**– ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి**



**వైరా టౌన్, ఫిబ్రవరి 13 (మనం న్యూస్)** : ఈనెల 15వ తేదీన అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో జరుగు ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరుతూ వైరాలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్గీయులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ నుండి మధిర రోడ్ లో ఉన్న మార్కెట్ యార్డ్ వరకు కొత్తగూడెం రోడ్డులోని ఐఎంఎల్ డిపో వరకు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బలపరిచిన వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు విజయభాయి మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన జరగనున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గంలోని ఐదు మండలాలలోని ప్రతి గ్రామ గ్రామాన పల్లె పల్లె నుండి పొంగులేటి అభిమానులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆమె పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య,రైతుబంధు మండల కన్వీనర్ మిట్టపల్లి నాగి, చేపల సొసైటీ అధ్యక్షుడు



షేక్ రహీం,మరియు నాయకులు చింతనిప్పు సుధాకర్కొ,ల్లి రమేష్ ,పోలా శ్రీనివాసరావు, కాంపాటి శేషగిరి,జాలాది రామకృష్ణ,పాశం రవి, పంది సైదులు, ఐలూరి మోహన్ రెడ్డి, దోనేపూడి సురేందర్ ,తిరుపతి శ్రీను,దార్ల శేఖర్, సంగెపు వెంకన్న,మోదుగు లక్ష్మయ్య, కన్నెగంటి వెంకటేశ్వర్లు,నల్లగట్ల బాబు,పర్స రవి, పర్సా వెంకట్ ,ఉయ్యూరు రామకృష్ణ, బండారు తిరుపతిరావు,తోటపల్లి కృష్ణ, మేడిశెట్టి కృష్ణ,కారుకొండ నరేష్ఏ,దునూరి వెంకన్న, మూడు మంతుల బుజ్జి,నాళ్ళ రమేష్, రేమల్ల సురేష్ ,పొన్నం ప్రసాద్ ,సరిపూడి రాము, మామిడాల నవీన్, గుడిపూడి వెంకటేష్ ,బొగ్గుల వాసిరెడ్డి,నల్లగట్ల తిరుపతిరావు, కన్నెగంటి నాగరాజు, ఉయ్యూరు నాగేశ్వరరావు,. దర్నా వెంకటేశ్వర్లు, దేవళ్ళ గోవిందరావు,దుగ్గిరాల జాకోబ్ నవీన్బు, డిగి వెంకన్న,మోరే శ్రీకాంత్, పంది నరేష్ ,దొంత నరసింహారావు,మాదం వెంకటేశ్వర్లు,వాసిరెడ్డి రమేష్, కొమ్మూరి శ్రీనివాసరావు,బొర్రా సర్వేశ్వరరావు,నిప్పు మూడుముంతల కోటయ్య,దుర్గ చిన్న, రాములు, తుర్క బాబు,ఇండ్ల గోపాలరావు, షేక్ ఖాదర్, షేక్ హుస్సేన్ ,ధారావత్ వెంకటేశ్వర్లు,హనుమాన్ ,జాలాది వెంకటయ్య,దేవిశెట్టి సైదులు,ఊరుకొండ శ్రీను, కుదురుపాడు వెంకన్న,రేచర్ల రామారావు,షేక్ షాబుద్దీన్ ,భాష సలీం, సత్తార్ కొమ్ము కొండ, కరసే తిరుమలరావు, తోటపల్లి రాములు, తడిమల్ల బాబు, ఓర్చు కోటేశ్వరరావు, పాల్గొన్నారు



# సువర్ణ అక్షరాలలో అండగా నిలిచినవారి పేరు

**– ఆత్మీయ సమ్మేళనం విజయంవంతం చేయండి**

**కారేపల్లి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్)**: ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెంట ప్రస్తుత కాలంలో నిలిచిన వారి పేరు శ్రీనన్న డైరీలో సువర్ణ అక్షరాలతో లిఖించబడి ఉంటుందని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అనుచరుడు ఇమ్మడి తిరుపతిరావు పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీన వైరాలో నిర్వహించే నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం కారేపలిలో ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ పదవిలో ఉన్నా, లేకున్నా సింగరేణి మండలంలపై తనకు ఉన్న మమకారాన్ని ఎల్లప్పుడే పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చూపిస్తూనే ఉన్నాడన్నారు. 2018 నుండి ఎన్ని అవమానాలు ఎదురైనా ప్రజల అండతొ వాటన్నింటిని లెక్కచేయకుండా ప్రజలకోసం పరితపించాడన్నారు. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో శ్రీనివాస్‌రెడ్డికి అండగా నిలవాల్సిన అవసతం ఎంతైనా ఉందని, ఇప్పుడు అండగా నిలిచిన ప్రతి ఒక్కరిని పేరుపేరునా గుర్తుంచుకుని రాబోయే రోజులలో సముచిత స్థానం కల్పిస్తా రన్నారు. వైరా నియోజకవర్గంలో 2014, 2018 రెండు దఫాలలో శ్రీనివాస్‌రెడ్డి అండ తొనే ఎమ్మెల్యేలుగా గెలిచారని, రాబోయే ఎన్నికలలో మూడోసారి గెలిపించి శ్రీనివాస్ రెడ్డి పేరుకు ఉన్న బ్రాండ్‌కు సార్ధకత చేకూర్చాలన్నారు. శ్రీనివాస్‌రెడ్డి అభ్యర్థిగా విజయబాయ్ రాబోయే ఎన్నికలలో బరిలో నిలిచారని, ఆమె విజయం సాధిస్తుంద న్నారు. వైరా ఆత్మీయ సమ్మేళనానికి భారీ ఎత్తున తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోత్ శ్రీనునాయక్, ఎండి అనిఫ్, మల్లెల నాగేశ్వరరావు, మాధారం సర్పంచ్ అజ్మీరా నరేష్, షేక్ మజీద్ పాషా, సింగరేణి ఉపసర్పంచ్ మనిగోండ నాగేశ్వరరావు, పాలిక లింగయ్య, పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పోలిస్తే కేసీఆర్ పథకాలు శూన్యం



**మణుగూరు, ఫిబ్రవరి 13 (మనం న్యూస్)** : భారతీయ జనతా పార్టీ మణుగూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపుమేరకు మణుగూరు పట్టణంలోని కమలాపురం గ్రామంలో ప్రజాగోస బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా కమలాపురం గ్రామ ప్రజలతో గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఈసాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వము ఎరువుల మీద ఇస్తున్న రాయితీ అదేవిధంగా కరోనా కాలం నుండి నేటి వరకు ప్రతి మనిషికి ఐదు కిలోల ఉచితరేషన్ ఇస్తున్నది ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ రైతుల శ్రేయస్సు కోసం రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని పునర్ ప్రారంభించిన మహనీయుడు మన ప్రియతమ ప్రధాని అని పేద ప్రజల అభివృద్ధి కోసమే భారతీయ జనతా పార్టీ నిరంతరం పరితపిస్తుందని తెలియజేశారు పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కల్వకుంట్ల ప్రభుత్వము ప్రజలను నేటికీ వంచిస్తూనే ఉందని అందుకు ఉదాహరణ గోదావరి వరదలు వచ్చినప్పుడు చెప్పిన మాటలు నేడు బడ్జెట్లో ప్రస్తావించకపోవడం మరి వాగ్దానమిచ్చిన కెసిఆర్ అలసత్వమా లేక పినపాక అభివృద్ధి కోసమే పార్టీ మారుతున్నాను అని ప్రకటించుకొని పార్టీ మారిన రేగా కాంతారావు అసమర్థతకు నిదర్శనమ ప్రజల గమనించాలని కమలాపురం నుండి రాత్రనకా పగలనకా ఇసుక తరలించుకుబోతున్న చోద్యం చూస్తున్న ప్రభుత్వం కమలాపుర గ్రామ వాసులకు వారికున్న ఏకైక రహదారిని పట్టించుకోకపోవడం చాలా బాధాకరం రేగా కాంతారావు మణుగూరు మున్సిపాలిటీకి నిధుల వరద అని ప్రకటించుకున్నారు కదా ఆ మున్సిపాలిటీలో ఉన్న కమలాపురం మరియు చిన్న రాయి గూడెం మీకు ఎందుకు కనిపించడం లేదు పూర్తిగా గిరిజన ప్రాంతమైన రాయి గూడెం గ్రామాన్ని అభివృద్ధి పరచడంలో ఎందుకు వైఫల్యం చెందుతున్నారు మీరు మీ నాయకులు అభివృద్ధి చెందిన విధంగా అక్కడి గ్రామ ప్రజలు ఎందుకు అభివృద్ధి చెందలేకపోతున్నారు గ్రామ ప్రజలకు సమాధానం చెప్పాలని లింగంపల్లి రమేష్ డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బూత్ కమిటీ అధ్యక్షులు కంపెల సుధాకర్. నియోజకవర్గ కన్వీనర్ పున్నం బిక్షపతి. సీనియర్ నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు. ప్రధాన కార్యదర్శులు కట్ట నారాయణమూర్తి . బిర రమేష్ .మహిళా మోర్చా అధ్యక్షురాలు సిరివేరు రేణుక. కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రుణాలు సకాలంలో చెల్లించి రాయితీలను రైతులు పొందండి

**– డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం**



**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** సొసైటీల ద్వారా ఈ ఏడాది రైతులకు రూ. 1600 కోట్ల రుణాలను అందజేయటం జరిగిందని డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం అన్నారు. సోమవారం స్థానిక డిసిసిబి బ్రాంచీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి యేటా రైతులు సకాలంలో రుణాలు చెల్లిస్తే వడ్డీ రాయితీ రావడం జరుగుతుందన్నారు. తద్వారా వడ్డీ భారం తగ్గుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సైతం రైతుల పిల్లలకు విదేశీ చదువుల కోసం రుణాలను ఇవ్వటం జరుగుతుందన్నారు. రూ.10లక్షల నుండి రూ.35లక్షల వరకు ఇవ్వటం జరుగుతుందన్నారు. కలెక్టర్ గ్రీవెన్స్‌లో దరఖాస్తు చేసుకుంటే వెంటనే రుణాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. పంట రుణాలపై ఏడు శాతం వడ్డీ చెల్లిస్తే మూడు శాతం మళ్లీ తిరిగి రైతులకు వస్తుందన్నారు. ఈ ఏడాది రూ 90వేల వరకు రుణమాఫీ ప్రభుత్వం ఇవ్వటానికి నిర్ణయించిందని, కాగా డిసిసిబి ద్వారా రూ.300కోట్ల వరకు రైతులకు రుణాలు మాఫీ అవుతాయన్నారు. డిసిసిబిలో రూ. 1023కోట్లు డిపాజిట్లు ఉన్నాయని,రూ.380కోట్లు బంగారు రుణాలు అందజేసినట్లు ఆయన తెలిపారు.

**సారేపల్లి నాగశిరోమణికి ఘన నివాళి**

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు సారేపల్లి శేఖర్ సతీమణి సారేపల్లి నాగశిరోమణి (54)కు డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట ఎంపిపి బానోత్ పార్వతి, వైస్ ఎంపీపీ నరుకుళ్ల సత్యనారాయణ, గానుగపాడు సొసైటి చైర్మన్ చెవుల చందర్రావు, గుంపెన సొసైటీ చైర్మన్ బోయినపల్లి సుధాకర్ రావు, సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గాదె లింగయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జడ వెంకయ్య, సత్తి నాగేశ్వరరావు, నడిపి క్రిష్ణయ్య, భారత రాంబాబు, ఆకుల శ్రీనివాసరావు, ఖమ్మం జిల్లా యాదవ్ సంఘం జిల్లా అధ్యక్షుడు గంగరాజు పాల్గొన్నారు.

# ఏఐపికేఎంఎస్ పాలేరు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా సోమనపల్లి వెంకటేశ్వర్లు, రెంటాల యాదగిరి ఏకగ్రీవ ఎన్నిక



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** దమ్మాయి గూడెం లో సోమవారం జరిగిన అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏ ఐ పి కెఎం ఎస్ )జనరల్ బాడీలో అధ్యక్షుడుగా దమ్మాయిగూడెంకు చెందిన సోమనపల్లి వేంకటేశ్వర్లును,కార్యదర్శి గా ఎం వెంకటాయపాలెం కు చెందిన రెంటాల యాదగిరిని ఏక గ్రీవంగా ఎన్నుకొన్నారు.ఉపాధ్యక్షులుగా వీర్ల వెంకటప్పారావు (కాచిరాజుగూడెం, రూరల్ ),సహాయ కార్యదర్శిగా చుంచు వెంకన్న (తిమ్మక్కపేట,టి పాలెం మండలం ),కోశాధికారిగా రాయబారపు యోహాన్ (పమ్మి, ముదిగొండ మండలం )తోపాటు 15మందిని ఎన్నుకున్నారు.వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టాన్ని పార్లమెంట్లో ఆమోదించాలని, ఉపాధి కూలీలకు 200రోజులు పని దినాలు కల్పించి, రోజుకూలీ రూ 600లు చెల్లించాలని, వ్యవసాయ కార్మికులకు ప్రత్యేక లేబర్ డిపార్ట్మెంట్ ను ఏర్పాటు చేయాలి, వ్యవసాయ కార్మికులకు ట్రేడ్ యూనియన్ హక్కులను కల్పించాలి. 57 సంవత్సరాలు నిన్న ప్రతి వ్యవసాయ కార్మికుడికి పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలి. మిగులు ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ భూదానోద్యమ భూములను వ్యవసాయ కార్మికులకు పంచాలి. గ్రామాల్లో రిజిస్టర్ ద్వారా వ్యవసాయ కార్మికుల పేర్లు నమోదు చేసే గుర్తింపు కార్డులను ఇవ్వాలి. పిఎఫ్ సౌకర్యం కల్పించాలి. వ్యవసాయ కార్మికులకు వారి కుటుంబాల్లో పని చేస్తున్న వారందరికీ ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తూ జీవిత బీమా సౌకర్యం కల్పించాలి. వ్యవసాయ కార్మికులకు ఇళ్ల స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణానికి అవసరమైన డబ్బులు ప్రభుత్వం ఇవ్వాలి. వ్యవసాయ కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్యా సౌకర్యాన్ని వారి కుటుంబాలకు పూర్తి వైద్య సౌకర్యాన్ని ప్రభుత్వమే కల్పించాలి.

# ఆదివాసి అస్తిత్వానికే ప్రమాదం

**– ఆదివాసీ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు తెల్లం నరసింహారావు దొర**

**కొత్తగూడెం/జూలూరుపాడు, ఫిబ్రవరి 13 (మనం ప్రతినిధి) :** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసుల అస్తిత్వానికి ప్రమాదం ఏర్పడిందని, ఆదివాసీల ఉనికి పూర్తిగా దెబ్బ తింటోందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు తెల్లం నరసింహారావు దొర ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో జూలూరుపాడు లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెల్ల నరసింహారావు దొర మాట్లాడుతూ, పోడు భూములకి పట్టాలి ఇస్తానని హామీనిచ్చిన ప్రభుత్వం ఉరికిచ్చి కాళ్ళు నరుకుతోందని,ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో ఆదివాసిలు చాలా దుర్భర పరిస్థితులలో జీవనం సాగిస్తున్నారని, ప్రస్తుతం ఉన్న ఎస్టీ జాతులకే ఏమి చేయలేని పరిస్థితి నెలకొనగా, ఇంకా,11 జాతులను వాల్మీకి బోయ, కిరాతక బేదారి, నిషాది, పెద్ద బోయ, తలయారి, కైతలంబాడి, బాట్, మధురాలు, చామర్, మధురాలను, పదకొండు జాతులను ఎస్టీ జాబితాలో కలపడానికి ప్రయత్నం జరుగుతుందని, ఈరోజు ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ సంపదనంతా దోచుకుంటూ ఈ చట్టాలన్ని తుంగలో తొక్కుతూ, ఈ ముఖ్యమంత్రి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, ఏజెన్సీ ప్రాంతంలో ఇక ఇక ఊరుకునేది లేదని తమ చట్టాలను తామే కాపాడుకుంటామని, ప్రాణాలర్పించైనా సాధించుకుంటామని, అదేవిధంగా పోడు పట్టాలు వెంటనే ఇవ్వాలని, ఆదివాసి బంధు కూడా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశానికి బచ్చల లక్ష్మయ్య , తెల్లం మహేష్, మల్కం ప్రవీణ్ మందరకల రాములు, బచ్చల నారాయణ,ఈసాల ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## పొంగులేటి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**– బానోత్ విజయభాయి**



**ఏన్కూరు, ఫిబ్రవరి 13 (మనం న్యూస్):** ఈనెల 15న వైరాలోని అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో నిర్వహించ తలపెట్టిన పొంగులేటి అభిమానుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పొంగు లేటి వర్గం వైరా ఎమ్మెల్యే అభ్యర్థి, నియోజకవర్గ నాయకురాలు విజయభాయి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈనెల 15వ తేదీన జరగనున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని, నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని ప్రతి గ్రామం, పల్లె నుండి పొంగులేటి అనుచర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గిద్దగిరి సత్యనారాయణ, నల్లమల శివకుమార్, ప్రహ్లాద రావు, శ్రీనివాసరావు, నరసింహారావు, రమేష్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**మణుగూరు, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కొండాయిగూడెం గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు తెలంగాణ ప్రభుత్వం విప్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాలు మేరకు ఆదివారం పి హెచ్ సి సెంటర్ కంటి వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్యం కోసం వచ్చిన ప్రజలను వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిసిసిబి మాజీ డైరెక్టర్ బోయిళ్ళ రమణయ్య ,సొసైటీ డైరెక్టర్ మామిడిపల్లి సీతారాములు , మామిడిపల్లి ప్రసాద్ , యువజన నాయకులు బోయిళ్ళ రాజు, సుధా బత్తుల ఇజ్రాయిల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఫైలేరియా (బోదకాలు) బాధితులకు మందుల కిట్ పంపిణీ చేసిన ఎంపీపీ



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** మండల కేంద్రము లోని ప్రధాన ఆసుపత్రిలో ఫైలేరి యా బాధితులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఎంపీపీ బోడ. మంగీలాల్ గారు మెడికల్ కిట్ పంపిణీ చేసినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫైలేరియా బాధితులు ఆత్మన్యూనతా భావానికి లోను కావద్దని,అలాగే గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కేసిఆర్ గారు ఫైలేరియా బాధితులకు పెన్షన్ సౌకర్యం కల్పించి,వారికి భరోసా కల్పిస్తున్నారని,వారిని తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు.అలాగే ఫైలేరియా నివారణ చర్యలు కూడా ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జయరాం ,ఎంపీ ఓ రాజేశ్వరి వైద్యాధికారి రామారావు ,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ సైపుద్దిన్ కొక్కిరేణి ఎంపీటీసీ గుగ్గిల్ల అంబేద్కర్ ,తిరుమలాయపాలెం గ్రామ సర్పంచ్ కొండబాల.వెంకటేశ్వర్లు , కొక్కిరేణి గ్రామ సర్పంచ్ గంట నిర్మలకృష్ణ బి ఆర్ ఎస్ నాయకులు సామ వెంకట్ రెడ్డి బాణాల బస్వా రెడ్డి ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐపికెఎస్ పాలేరు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా బానోత్ శంకర్ నాయక్, మారుతి మల్లయ్య ఏకగ్రీవ ఎన్నిక



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** దమ్మాయిగూడెంలో జరిగిన సంఘం పాలేరు డివిజన్ నిర్మాణ జనరల్ బాడీలో అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం (ఏ ఐ పి కె ఎస్ )పాలేరు డివిజన్ అధ్యక్షుడు గా ఆ. శంకర్ మరియు కార్యదర్శి గా మారుతి మల్లయ్య లనుఏకగ్రీవంగా ఎన్నికొన్నారు.ఉపాధ్యక్షులు గా పోటు నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా కుర్రా వెంకన్న, కోశాధికారిగా తోట పెద్దప్పారావు మొత్తం మొత్తం 18మందితో కమిటీ ని జనరల్ బాడిలో ఎన్నుకున్నారు.రైతు పంటలకు సమగ్ర గిట్టుబాటు చట్టం చేయాలని, రైతు ఆత్మ హత్యలను అరికట్టాలని,సీసీఐ ని ఎత్తివేసే ఆలోచనను విరమించుకోవాలని, కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయానికి నిధుల కోత విధించడం మానుకోవాలని తీర్మానించారు.

# బెల్లం వేణును అరెస్టు చేయాలని జిల్లా కలెక్టర్‌కు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకుల వినతి

**ఖమ్మం, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :**
ఐదు రోజుల క్రితం దేవాదాయ శాఖలో పనిచేస్తున్న సమత అనె ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ పై ఖమ్మం రూరల్ మండలం టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బెల్లం వేణు అనుచితంగా దుర్భాషలాడటం వలన ఆమె మానసికంగా ఆందోళనకు గురై మనస్థాపం చెంది ఆత్మహత్య ప్రయత్నం చేసినది. ఈ విషయమై ఖమ్మం కలెక్టరేట్ గ్రీవెన్స్ లో కలెక్టర్‌ను బెల్లం వేణు పై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ పెట్టి అరెస్టు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మధ్యకాలంలో బహుజనులపై ఆధిపత్య కులాల దాడులు రోజురోజుకీ పెరుగుతూ వస్తున్నాయి. అధికారులకు, న్యాయవాదులకు కూడా రక్షణ లేనప్పుడు ఒక సామాన్య పౌరుడికి ఏ విధంగా రక్షణ కల్పిస్తుంది ఇ ప్రభుత్వం. ఇకనైనా ప్రభుత్వం ప్రభుత్వ అధికారుల చేత ఈ విషయాలపై దృష్టి సారింపజేసి ఈ తారహ దాడులను నియంత్రించాలని, ఇటువంటి సంఘటన మరోసారి పునరావృతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు, కన్వీనర్ గుంతేటి వీరభద్రయ్య, కో కన్వీనర్ బద్రు నాయక్, పెరుగు వెంకటరమణ, యాదవ్, నకరికంటి సంజీవరావు రిపబ్లిక్ (ఎ)



పార్టీ ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్, అబ్దుల్ రెహమాన్ , వల్లేపు సోమరాజు, మాల మహానాడు నాయకులు దాసరి శ్రీనివాస్ గొట్టే ముక్కల శ్రీనివాస్, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు బొడ సతీష్ నాయక్, వీరన్న నాయక్, శంకర్ నాయక్, ఐక్యవేదిక మహిళా నాయకులు ఉపేంద్ర నాయక్, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సొమ్ముతో చెలగాటమాడిన ఆర్థిక నేరగాడు గౌతమ్ అదానిని తక్షణమే అరెస్టు చేయాలి

**– సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె సారయ్య డిమాండ్ – ఇల్లందు ఎస్బిఐ బ్యాంకు, ఎల్ఐసి, కార్యాలయం ముందు ఆందోళన**

**ఇల్లందు, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :**
ఇల్లందు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య ఆధ్వర్యంలో సోమవారం ఇల్లందు స్టేట్ బ్యాంక్ ఇండియా (ఎస్ బి ఐ బ్యాంక్) పాత బస్టాండ్ ప్రాంగణంలోని ఎల్ఐసి కార్యాలయాల ముందు సిపిఐ. నాయకులు శ్రేణులు ధర్నా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ. రాష్ట్ర సమితి నాయకులు కే సారయ్య. మాట్లాడుతూ.లక్షల కోట్ల రూపాయల ప్రజాధనంతో దేశ సంపదను కొల్లగొట్టిన ఆర్థిక నేరగాడు గౌతమ్ ఆదానిని తక్షణమే అరెస్టు చేయాలని జైంట్ పార్లమెంట్ కమిటీని నియమించి జరిగిన ఆవు కథ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. 2014లో ఎన్నికల సమయంలో నాది నీతివంతమైన పాలన అని నేను తినను ఎవరిని తిననీయనని చౌకీదారునని చెప్పుకునే అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ తీరా తన అధికార ఎనిమిది సంవత్సరాల కాలం అనంతరం 609 స్థానంలో ఉన్న గౌతమ్ ఆదానిని ప్రపంచ రెండో కుబేరుడుగా రెండో స్థానాల్లో చేర్చిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందని నిందించారు. వీరి ఆర్థిక అవకతవకలన్నీటి పైన అమెరికాకు చెందిన హిడెన్ బర్గర్ అనే సంస్థ ఆదాని సంస్థలు చేసిన అబద్ధపు ప్రచారాలు ఆర్థిక మోసాలను బయట పెట్టడం ద్వారా మొత్తం ప్రపంచం దేశమంతా నివ్వేర పోయింది. ప్రజల సొమ్ముతో అక్రమంగా మోడీ ఆదాయం నిర్మించుకున్న సామ్రాజ్యమంతా కూలిపోయింది. కేవలం పది రోజుల్లోనే 10 లక్షల కోట్ల రూపాయలు ఆవిరి అయిపోయాయి. బోఫోర్స్ కుంభకోణం కన్నా అతిపెద్ద కుంభకోణం అయినటువంటి ఈ కుంభకోణంపై అన్ని ప్రతిపక్ష పార్టీల తో కలుపుకొని ఒక జాయింట్ పార్లమెంటు కమిటీని నియమించి విచారణ జయించాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు ఎస్బిఐ ఎల్ఐసి బ్యాంక్ ఆఫ్ బరోడా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఇలా అనేక బ్యాంకుల ద్వారా వేల కోట్ల రూపాయల రుణాలు తీసుకొని ఈరోజు ఆ సంస్థలన్నీటిని రోడ్డున పడేసే పనులు ప్రధాని మోడీ ఆదానిలు చేశారని ఆయన మండిపడ్డారు. నిరో మోడీ లలిత్ మోడీ అనేకమంది ఆర్థిక నేరగాళ్లు ఎలాగైతే ఈ దేశం విడిచి పారిపోయారో గౌతమ్ ఆదాని కూడా పారిపోయే ప్రమాదం ఉందని అందుకే అతని ముందస్తు అరెస్టు చేయాలని సారయ్య డిమాండ్ చేశారు. దొంగే దొంగ అన్నట్టు కేంద్ర ప్రభుత్వం దేశాన్ని తలకిందులు చేసే ఇంత పెద్ద వ్యవహారం జరిగినా పార్లమెంట్లో ప్రతిపక్ష పార్టీలన్నీ దీనిపై గగ్గోలాలు పెట్టిన ప్రధాని నరేంద్ర



మోడీ గాని కేంద్ర ప్రభుత్వం గానీ ఈ వేవాహారం పైన ఒక్క మాటైనా మాట్లాడకపోవడం ఎంత దుర్మార్గమైన చర్య అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది నిన్న పార్లమెంట్లో ప్రతిపక్ష నాయకులు దీనిపై ప్రశ్నలు స్పందిస్తే సమాధానంగా గంటకు పైగా మాట్లాడిన మోడీ దొంగే దొంగ అని అర్చినట్టుగా ప్రతిపక్షాల పైన ప్రతిదాడి చేశాడే తప్ప బాధ్యత కలిగిన పదవిలో ఉన్న అతను సమాధానం చెప్పే వైపుగా ఆలోచించలేదు తక్షణమే గౌతమ్ అదాని ఆస్తులన్నీ జప్తు చేసి ప్రభుత్వ రంగ సంస్థల న్నీటికి జరిగిన నష్టాన్ని పూడ్చాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. అలాగే 2023 24 సంవత్సరాల గాను మొన్న ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో పేదల నోట్లో మట్టికొట్టుతో డబ్బున్న బడా బాబులకు కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాసే విదంగా కేంద్ర బడ్జెట్ రూపొందించడం జరిగిందని ఆక్రోశించారు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు దేశంలో 40 శాతం సంపద ఒక్క శాతం ప్రజల ధనవంతుల చేతిలో ఉందని మొత్తం సంపాదనలో పది శాతం మంది ప్రజల చేతిలో 80 శాతం సంపద ఉందని ఇది ప్రజాస్వామ్య దేశానికి గొడ్డలి పెట్టి లాంటిదని దీన్ని వ్యతిరేకించాల్సిన బాధ్యత కలిగిన దేశ పౌరులందరికీ ఉందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి బ్రహ్మం, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, సిపిఐ పట్టణ మండల కార్యదర్శులు బందం నాగయ్య, ఉడుత ఐలయ్య, టిజెఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ,23వ వార్డు కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, శంషుద్దీన్, మంచాల వేంకటేశ్వర్లు, బంటు యాదగిరి, కొత్త రాజయ్య, సూరి బాబు, బైరవేని సదానందం, ఎస్కే వలి, సాంబమూర్తి, బజారు ఆంజనేయులు, వడ్ల శ్రీనివాస్, బొప్పిశెట్టి సత్యనారాయణ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ కమటం చంద్ర, శ్రీలక్ష్మీ, కనకతార, పాల్గొన్నారు.

# ఖబడ్దార్.. బండి సంజయ్

**– బండీ...నీ..బండీ..ఇరుసు ఇరుగుద్దీ.**
**– సారీ ...చెప్పకపోతే తెలంగాణ ప్రజలే నీకు బుద్ధి చెబుతారు**
**– బారాసా ముస్లిం మైనారిటీ ఖమ్మం జిల్లా నాయకులు షేక్ షకీల్ పాషా**



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :**
సచివాలయం నూతన భవనంపై ఏర్పాటు చేసిన జాతీయ చిహ్నాల డోమ్ లను కూల్చి వేస్తామని చెప్పిన బండి సంజయ్ తెలంగాణ ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని బారాస ముస్లిం మైనార్టీ ఖమ్మం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు..భారత రాజ్యాంగం పట్ల అవగాహన లేకుండా బండి సంజయ్ మాట్లాడితే ఎలా..?? అని షకీల్ పాషా ప్రశ్నించారు...సుప్రీం కోర్టు, గుజరాత్ రాష్ట్రం సచివాలయం సహా అనేక రాష్ట్రాల సచివాలయం భవనాలపై ఇదే తరహా డోమ్ లు ఉన్న వాస్తవం బండి సంజయ్ కు తెలియక పోవడం విచారకరమన్నారు.. బండి సంజయ్ స్వారి చెప్పకపోతే తెలంగాణ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని షేక్ షకీల్ పాషా హెచ్చరించారు.

# హాత్ సే హాత్ జోడోయాత్ర కాంగ్రెస్ శ్రేణుల్లో కొండంత భరోసా

**– మర్కోడ్ గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి చిరంజీవి**

**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :**



మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకుల కార్యకర్తల ఆధ్వర్యంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా మేడారం సమ్మక్క సారలమ్మ దేవతల దీవెనలతో రేవంత్ రెడ్డి మొదలుపెట్టిన హాత్ సే హాత్ జోడయాత్రకు మండలం నుండి నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ శ్రేణులు తండోపతండాలుగా మణుగూరు బయలుదేరి వెళ్లడం జరిగింది మర్కోడు గ్రామ అధ్యక్షుడు తాళ్లపల్లి చిరంజీవి అన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అని రేవంత్ రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడయాత్రకు జనాలు కాంగ్రెస్ పార్టీకి నిరంజనం పడుతున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సేల్ జిల్లా నాయకులు పడిగ సమ్మయ్య మర్కోడ్ గ్రామ అధ్యక్షుడు తాళ్లపల్లి చిరంజీవి, పార్టీ నాయకులు తాళ్లపల్లి కృష్ణారి, సుతారి కృష్ణ ఇర్పా నాగేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసిలకు పోడు పట్టాలివ్వాలి

**– కొమరం భీం ఫౌండేషన్ డిమాండ్**

**కొత్తగూడెం/జూలూరుపాడు, ఫిబ్రవరి 13 (మనం ప్రతినిధి) :**



కొమరం భీం ఫౌండేషన్ జూలూరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో జూలూరుపాడు తహసిల్దార్ ఆఫీస్ లో పోడు భూమి సాగులో ఉన్న ప్రతి ఒక్కరికి పోడు భూములు పట్టాలు ఇవ్వాలని, ఆదివాసీల కోసం ఒక ఎకరం స్థలంలో కొమరం భీమ్ కమ్యూనిటీ హాలు కట్టించాలని, ఆదివాసీలు అందరికీ ఎటువంటి షరతులు లేకుండా ప్రతి ఒక్క ఆదివాసి కుటుంబానికి ఆదివాసి బంధు10 లక్షల రూపాయలు ఇవ్వాలని, ఇండ్లు లేని ఆదివాసి నిరుపేదలకు 8 లక్షల కేటాయించి ఇండ్లు ఇవ్వాలని, ఆదివాసి ఇంటి ఇలవేల్పులకు ప్రతి గ్రామంలో స్థలం కేటాయించి 30 లక్షలతో గుడి కట్టించాలని, ఆదివాసి పూజారులకు నెలకు15 వేల జీతం ఇవ్వాలని, ఆర్థికంగా ఎదగటానికి ట్రైకర్ లోన్లు మంజూరు చేయాలని, కొత్తగా 11 కులాలను ఎస్టీ జాబితాలో కలపటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అసెంబ్లీలో తీర్మానం చేసిన దాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జూలూరుపాడు తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. పోడు సర్వే చేసి పోడు భూమి సాగులో ఉన్న ప్రతి ఆదివాసి దరఖాస్తు దారుడికి పోడు భూమి పట్టాలు ఎటువంటి షరతులు లేకుండా ఇవ్వాలని జూలూరుపాడు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తెల్లం నరసింహారావు దొర, కొమరం భీం ఫౌండేషన్ మండల కమిటీ బచ్చల లక్ష్మయ్య, తెల్లాౌ మహేష్, బచ్చల రాంబాబు, ముల్కం వీరభద్రం, ఈసాల ఎర్రయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే మెచ్చా

**దమ్మపేట, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు పాల్గొనడం జరిగింది ఈ ప్రమాణ స్వీకారం సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ పాలక మండల కి అధ్యక్షులుగా దా ర రమేష్ ఉపాధ్యక్షులుగా పానుగంటి చిట్టిబాబు కార్యవర్గ సభ్యులుగా బండ్ల లక్ష్మయ్య చిన్న శెట్టి శకుంతల ఉయ్యాల లక్ష్మినారాయణను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయం ఎప్పటికీ అందజేస్తాన ని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం సందర్భంగా ఈవో సూర్య ప్రకాష్ రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే గ్రాండ్ ద్వారా ఆలయ అభివృద్ధి కొరకు 50 లక్షల వరకు మంజూరు చేయడానికి అవకాశం ఉన్నందున తప్పనిసరిగా ఆ గ్రాండ్ తాను తీసుకో రావడం కొరకు తప్పనిసరిగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు దారా రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షులుగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా ఆలయ అభివృద్ధి కొరకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సభాముఖంగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమము అనంతరం నూతన పాలకవర్గం ఎమ్మెల్యేను శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు దొడ్డకుల రాజేశ్వరరావు వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు మండల పశువైద్యాధికారి మన్యం రమేష్ బాబు మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు వై సర్పంచి దా ర యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడి పార్టీ కాంగ్రెస్

## – మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్

**కల్లూరు, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :**
దేశవ్యాప్తంగా పేదవాడికి న్యాయం చేసిన, సంక్షేమ పథకాలను అందించిన ఏకైక పార్టీ కాంగ్రెసేనని హథ్ సే హథ్ జోడో యాత్రలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ టి పీ సీ సీ ఉపాధ్యక్షులు మాజీ మంత్రి వర్యులు సంబాని చంద్రశేఖర్ అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఆయన పర్యటిస్తున్నారు. అందులో భాగంగా మండలంలోని గ్రామపంచాయతీలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీని తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించేందుకు మండల అధ్యక్షులు పెద్దబోయిన దుర్గ ప్రసాద్ అధ్యక్షతన కాంగ్రెస్ సీనియర్ నేతలు, కార్యకర్తలు ఏ ఐ సీ సీ మరియు టి పి సీ సీ పిలుపు మేరకు, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో సోమవారం ఉదయం హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్రని మండలంలోని లింగాల, వాచ్యానాయక్ తండా, బోడేమల్లె, యర్ర బోయినపల్లి గ్రామాలలో పార్టీ జెండాను ఆవిష్కరణ చేసి పాదయాత్రను మాజీ మంత్రివర్యులు సంబాని చంద్రశేఖర్ ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల చార్జ్ షీట్ ను, రాహుల్ గాంధీ సందేశాన్ని ప్రతి ఒక్కరికి తెలిసేలా గ్రామాల్లో తిరుగుతూ కరపత్రాలను ప్రజలకు అందేలా చూడాలని అన్నారు. పల్లెల్లోని ప్రజల సమస్యలను తెలుసుకోవడం వాటికి పరిష్కార మార్గాలను సూచించాలని నేతలకు తెలియజేశారు. బీ జే పీ, బి ఆర్ ఎస్ ప్రభుత్వాల ద్వంద వైఖరిని, అధికారం కోసం వారు చేస్తున్న మోసపూరిత హామీలు ప్రజలకు జరిగిన అన్యాయం కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలను, కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని తెలియజేశారు. అలాగే రైతుల కోసం



రూపొందించిన వరంగల్ రైతు డిక్లరేషన్ గురించి తెలిపి, రైతు క్షేమమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, స్టేట్ ఎస్సీ డీ పీ టీ కన్వీనర్ కొండూరి కిరణ్ కుమార్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన దుర్గాప్రసాద్, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిపి గోపాలస్వామి, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, పాయాపూర్ గ్రామకమిటీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శర్మ, బీ సీ సెల్ అధ్యక్షులు పుల్లారావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగపోగు కృష్ణ, కాంగ్రెస్ నాయకులు తోట జనార్ధన్, మట్టూరి రామారావు, ప్రసాద్, భాస్కర్ రావు, వెంకటేష్, దారా రంగా, బొడ్డు కృష్ణ, చుక్కా, కల్లేపల్లి రమేష్, లక్ష్మారెడ్డి, సమీర్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్గ పోరుతో అభివృద్ధికి ఆమడ దూరం మొండితోపు పంచాయతీ ఒకటో వార్డు అభివృద్ధికి నోచుకోని దుస్థితి

**– మంజూరైన నిధులు వార్డు మెంబర్ కు తెలవకుండా ఖర్చు అయిన దుస్థితి. ఓ వర్గ ఉప సర్పంచ్ కొడుకుదే పెత్తనం**

**– అభివృద్ధికి దూరంగా ఉండడానికి ఓ కారణం వార్డ్ మెంబర్ బీద కుటుంబానికి చెందిన మైనార్టీ మహిళ**

**ఇల్లందు, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :**

ఇల్లందు మండలం మొండితోకు గ్రామపంచాయతీ ఒకటో వార్డు మెంబర్ ఎస్ కె. జమీల బేగం సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వారు తెలిపిన వివరాల ప్రకారం. టిఆర్ఎస్ పార్టీ నుండి నేనెందుకు గెలిచాను అసలు నేను గెలిచి సాధించింది ఏమిటి. గల్లీ స్థాయి నుండి మండల, జిల్లా, డివిజన్, స్టేట్, లెవెల్ లో ఉన్న ప్రభుత్వ, అధికారులతో పాటు రాజకీయ నాయకులు, మంత్రులు, ఈ విషయంలో కలుగజేసుకున్న గెలిచిన కాడి నుండి నేటి వరకు ఏమి జరుగుతుందో తెలవని దుస్థితిలో ఉన్న టిఆర్ఎస్ వార్డ్ మెంబ.ర్ ఎస్.కె జమీలా బేగం. ముస్లిం మైనారిటీ టి ఆర్ ఎస్ బి ఆర్ ఎస్ పార్టీ 1వ వార్డ్ మెంబెర్ మొండితోగు గ్రామపంచాయతీ ఇల్లందు మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేను టిఆర్ఎస్ పార్టీ లోనే గేలీ చి టిఆర్ఎస్ పార్టీ లోనే వున్నా ఇప్పటికి గెలిచి 4సంవత్సరాల 2నెలలు పూర్తి అయింది. అని సంతోషించాలో లేక ఏడవాలో అర్థం కానీ పరిస్థితి లో వున్నా. ఎందుకంటే గతంలో ఉమ్మడి రొంపేడ్ గ్రామపంచాయతీ గాఉన్న దానిని తీసేసి గ్రామపంచాయతీ లు అభివృద్ధి జరగాలంటే చిన్న చిన్న గ్రామపంచాయ ుతీలుగా బాగుటుంది అని చెప్పి పలు పంచాయితీలుగా విభజించారు. అప్పుడు మాలాంటి యువతకు ప్రజాసేవా చేసుకునే అవకాశం వచ్చింది అని అనుకున్నాం మన వార్డ్ మన ప్రజలు మన కుటుంబ సభ్యులు అని అనుకున్నాను అప్పుడు వార్డ్ లో వున్నా ప్రజలందరిని పిలిచి వీధిలో ఒక చెట్టు కింద క్రూచొని వారి సమస్యలు వారి ఇబందులు అడిగి తెలుకున్నాము అప్పుడు వారుకూడా ఇంతకు ముందు గేలేచిన వారు ఇక్కడ అభివృద్ధి చెయ్యలేక పోయారు. మీరు ఈ వీధి లోని వారే కనుక ఇక్కడ సమస్యలు మీకు తెలుసుకాబ్బటి మిమల్ని గేలేపిస్తాము మా సమస్యలు పరిష్కరించండి అని చెప్పారు మేము కూడా సరే అని చెప్పాము ఏమైనా ఉంటే చెప్పండి అని అడిగాను అప్పుడు వారు కొన్ని సమస్యలు చెప్పారు. పరిష్కరిస్తాం అని నేను,2వ వార్డ్ సభ్యుడు మాటఇచ్చారు అక్కడ ప్రజలు మాకు ఓటు వేసి గెలిపించారు. కానీ ఇప్పటికి ఇక్కడ వున్నా సమస్యలు ఇప్పటికీ చేయలేక పోయాము అని చెప్పడానికి ముందుకు వచ్చాను గతంలో ఇక్కడ15ఫీట్ల దారివుండేది ఆ దారిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకున్నారు వారిని అక్కడ స్థానికులం అందరం కలిసి అడిగినం అయినా వారు పటించుకోలేదు ఒక ఇంటి డ్రైనేజి వాటర్ పోనియకుండా ఇబందులు పెడుతుంటే ఆ ఇంటి వారు అడిగారు మా డ్రైనీజీ వాటర్ ఎందుకు పోనియడం లేదు అని అడగగా వారిని నోటికి వచ్చిన భూతులు తిడుతున్నారు. ఆ విషయాన్ని వారు నాకు చెప్పారు. నేను వారిని అడిగాను అడుగుతే నన్నే తిట్టారు ఇక్కడ విషయాన్ని స్థానిక ఉపసర్పంచ్ కి నేను ఆ కుటుంబం తెలియజేసారు. అయినా వారు పట్టించుకోలేదు. ఎన్ని సార్లు చెప్పిన నిర్లక్ష్యం చేసారు ఈ విషయాన్ని ఇల్లందు టిఆర్ఎస్ పార్టీ పెద్దలకు కూడా చెప్పారు వారుకూడా పట్టించుకోలేదు. నేనుకూడా చెప్పాను అయినా నిర్లక్ష్యం చేసారు స్థానికుడు వారి చుట్టూ తిరిగి తిరిగి ఇక్కడ విషయాన్ని చెప్పారు వాళ్లు ఇక్కడ వున్నా ఉప సర్పంచ్ కుమారుడిని పిలిచి అడగగా ఆ విషయాన్ని దాటి వేశారు ఇక్కడ గతంలో 15ఫీట్ల దారివుంది అని స్థానికుడు అడగగా దారిలేదు ఏమి లేదు అని బెదిరించారు ఆ స్థానికుడు డ్రైనేజి లు రోడ్డులు లేక ఇబందులు పడుతున్నాము అని గ్రామ సభలో అక్కడ వున్నాకొంత మంది స్థానికులు నేను గ్రామ సర్పంచ్ కు మెమోరాండం ఇచ్చాము నేను స్థానికులం సర్పంచ్ ని పదే పదే అడుగగా అక్కడ వున్నా ఉప సర్పంచ్ మరియు వారి కుమారుడు అక్కడ దారి లేదు ఏమి లేదు అని సర్పంచ్ కు చెప్పారు అడిగి అడిగి విసుగువచ్చింది అయినా మళ్ళీ ఇల్లందు టిఆర్ఎస్ పార్టీ వాళ్లకు చెప్పాము వారు మీ వార్డ్ కు రాము అన్నారు స్థానికులు ఇల్లందు లో వున్నా అన్ని పార్టీ వాళ్లకు చెప్పారు వారు కూడా నాకు ఫోన్ చేసి అడిగారు అది నిజమే అని చెప్పాను మాట్లాడుదాం అని చెప్పారు కానీ రావడంలేదు ఈ విషయం పై స్థానిక మండల అధికారులకు జిల్లా అధికారులు తెలియజేసాం మళ్ళీ వర్షం పడుతుంటే కలెక్టర్ కి వాట్సాప్ ద్వారా తెలియజేసాం కలెక్టర్ అధికారులను ఆదేశించారు వాళ్లు ఒక రోజు అధికారులు ప్రజాప్రతినిధులు వచ్చి చూసి పోయారు అని ఆ స్థానికుని కుటుంబం పై దాడి చేసారు ఆ దాడి విషయం అందరికి తెలుసుఅది నిజం అయినా ఎవ్వరు పట్టించుకోలేదు అయినా ఈ విషయాన్ని సైతం కలెక్టర్ కి తెలియజెసం అయినా పట్టించుకోక పోవడంతో ఇక్కడ స్థానికులం వార్డ్ మెంబెర్ కలెక్టర్ కి కలిసి 15ఫీట్ల దారి గురించి పదేపదే వివరించం వారు కూడా పట్టించుకొక పోవడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోస్థానికులు నేను టవర్ ఎక్కి నిరసన తెలియజేశాం అప్పుడు కలెక్టర్ 10రోజుల్లో సమస్య పరిష్కరిస్తాము అని చెప్పి ఇప్పటికి కూడా చేయడం లేదు ఈ విషయం పై స్థానికులకు నేను సపోర్ట్ చేస్తున్నాను అని నా ఇంటిపై మూడుసార్లు రాళ్లు వేసి నన్ను బూతులు తిడుతూ నా సెల్ పగలకొట్టినాపై రాళ్లు విసిరారు. ఒకసారికాదు మూడు సార్లు జరిగింది. అయినా ఎవ్వరు పటించుకోవడం లేదు ఈ విషయాన్ని ఇక్కడ జరుగుతున్న విషయాలన్ని టి పై స్థానిక ఏం ఎల్ ఏ. కి చేపిన పటించుకోవడం లేదు ఈ విషయంపై గతంలో ఎంపీడీఓ ఆఫీస్ ముందు నిరసన తెలియజేశాను. అయినా పట్టించుకోవడం లేదు ఈ విషయాన్ని స్వయంగా మూడు సార్లు ఉమ్మడి జిల్లా మంత్రి కి కూడా తెలియజేశాం రాష్ట్ర ఆర్థికశాఖ ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు కి సిద్దిపేటలో హైదరాబాద్ లో ఖమ్మం లో స్వయంగా కలిసి చేపిన రాతపూర్వకంగా ఇచ్చిన సమస్య ఇంకా పరిస్కా రం కాలేదు అలాగే స్థానికులు కూడా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి వర్యులు కలిసి విన్నవించారు మంత్రి వర్యులు స్వయంగా జిల్లా కలెక్టర్, కి స్థానిక ఎం ఎల్ ఏ,కి జిల్లాపరిషత్ చైర్మన్ కి చేపిన ఇక్కడ సమస్య ఇంకా పరిష్కారం కాలేదు. అయినా అయింది అని తప్పు దోవ పట్టిస్తున్నారు ఈ విషయాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ, ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు కి ఫోన్. వాట్సాప్ ద్వారా తెలియజేశాను. నువ్వు ఏమి ఇబ్బంది పడకు నీకు నేను వున్నా అని భరోసా ఇచ్చారు. ఏం ఎల్ ఏ కి మళ్ళీ ఒకసారి చెప్తా అన్నారు. కాకపోతే ఈసారి హైదరాబాద్ కు స్వయం గా రమ్మనారు. నేను వేరే పార్టీ వాళ్ళతో పోతున్నాను అని నాపై దృష్టి ప్రచారం చేస్తున్నారు. ఎన్ని ఇబందులు పెట్టిన ఎన్ని అవమానాలు జరిగిన నన్ను గెలిపించిన ప్రజల కోసం పార్టీ లో నే వుంటూ నా వార్డ్ అభివృద్ధి కోసం కొట్లాడుతాను అవసరమైతే ప్రాణ త్యాగనికి ఐనా వెనుకడాను. అని ఇప్పటికయినా కొందరు ప్రజాప్రతినిధులు ఆలోచించుకోవాలి. జై తెలంగాణా జై కెసిఆర్, జై కేటీర్ జై హరీష్ రావు.

# సిద్దినేనిగూడెం గ్రామంలో కంటి వెలుగు ప్రారంభించిన సర్పంచ్ పెదనాగిరెడ్డి



**మధిర, ఫిబ్రవరి 13 (మనం న్యూస్):**
మధిర మండల పరిధిలోని సిద్దినేని గూడెం గ్రామంలో కంటి వెలుగు కార్యక్ర మాన్ని గ్రామ సర్పంచ్ వేమిరెడ్డి పెద్ద నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం నందు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, సెక్రటరీ లక్ష్మి ప్రసన్న , ఏఎన్ఎం మరియమ్మ, రాజ్యలక్ష్మి, సత్యవతి ఆశలు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల కిట్‌లను అందజేసిన డాక్టర్ జిఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు



**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 13 (మనం ప్రతినిధి) :**
భద్రాద్రి కొత్తగూడం జిల్లా కేంద్రంలోని హేమచంద్రపురం, చుంచుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్ లను పరీక్షా పాడ్ మరియు పెన్నులు, కవర్స్, హాల్ టికెట్ కవర్స్, స్కేల్ వంటి ఐదు రకాల కిట్స్ ను డాక్టర్ జిఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావు పిలుపు మేరకు తన చిన్ననాటి మిత్రబృందం విద్యార్థులకు ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా మిత్రబృందానికి డాక్టర్ జిఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కె.కృష్ణారావు, రమేష్ , జోగారావు, కేశవపట్నం. శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, సామాజిక వేత్త కడవెండి.వేణుగోపాల్ , పాపారావు, పాఠశాల హెడ్ మాస్టర్స్ లీలా, వసంత లక్ష్మి , ఉపాధ్యాయులు పాల్గొని 126 విద్యార్థులకు కిట్ లను అందజేసారు.

# టీఆర్ఎస్ నాయకుడు యాకయ్యకు అండగా నిలిచిన సుడా డైరెక్టర్ సంజీవరెడ్డి

**– 50 కిలోలు బియ్యం అందజేత**



**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :**
ఖమ్మ రూరల్ మండలంలోని ఏదులాపురం గ్రామనికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకుడు కోయిల యాకయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్నాడు, తన ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలుసుకున్న ఏదులాపురం టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు విషయాన్ని సుడా డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి తెలియజేయగా వెంటనే స్పందించి 50 కిలోల బియ్యం అందజేశారు. సుడా డైరెక్టర్ సంజీవరెడ్డి ఏదులాపురం టిఆర్ఎస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ఏదులాపురం గ్రామ శాఖ ఉపాధ్యక్షులు నారపాటి రమేష్ గరుడ రమేష్ చక్రాల నాగేశ్వరావు దాట్ల ప్రసాద్ అట్టూరి వీరబాబు టేకుమట్ల వీరభద్రం నారపాటి మురళి ఏర్పుల జీవన్, ఏర్పుల బుచ్చి రాములు నారపాటి రామయ్య పొన్నెకంటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి సమన్వయంతో జాతర విజయవంతం చేయాలి

## – సమీక్ష సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాములు నాయక్



**కారేపల్లి రూరల్, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 18వ తేదీ నుంచి మూడు రోజులపాటు జరిగే మండల పరిధిలోని పోలంపల్లి గ్రామపంచాయతీలోని కోటిలింగాల జాతరను విజయవంతం చేసేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు అందరూ సమన్వయంతో పనిచేయాలని వైరా శాసనసభ్యులు రాములు నాయక్ అన్నారు. సోమవారం ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ ఆలయ ప్రాంగణంలోని ఫంక్షన్ హాల్లో జాతర పైన అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాముల నాయక్ ఆలయ చైర్మన్ అలెం వెంకటేశ్వర్లు ను జాతరకు సంబంధించిన సమస్యలు, అవసరమైన సౌకర్యాల గురించి అడిగారు. జాతరలో ప్రధానంగా రోడ్డు సమస్య నెలకొందని పేరుపల్లి నుండి రోడ్డు మార్గం సరిగా లేక ఇబ్బందులు కలుగుతున్నాయి అన్నారు. ఆలయం వద్ద ఉన్న వాగుపై వంతెన లేకపోవడంతో ప్రతి సంవత్సరం భక్తులకు అసౌకర్యంగా ఉంటుందని దీని ద్వారా ఆలయానికి చేరుకోవడానికి సుదూర ప్రయాణం చేయాల్సి ఉంటుందన్నారు. జాతర సందర్భంలో విద్యుత్ కనెక్షన్ మంచినీరు, స్నాన ఘట్టాలు, తాత్కాలిక మరుగుదొడ్లు తదితర సమస్యలను వెంకటేశ్వర్లు సమీక్ష సమావేశంలో తెలిపారు. ఈ సమస్యలపై ఆయా శాఖల అధికారులు మాట్లాడారు. జాతర మొత్తాన్ని మూడు సెక్టార్లుగా విభజించి భక్తుల సౌకర్యం కోసం పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్ పేర్కొన్నారు. ఎప్పటి లాగానే తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ మంజూరు చేస్తానని నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని మండల విద్యుత్ శాఖ అధికారి విజయ్ తెలిపారు. ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ జాతరలో ప్రధానంగా సానిటేషన్ సమస్య తలెత్తకుండా స్థానిక కార్యదర్శి తో పటు పరిసర గ్రామ పంచాయతీల సిబ్బందితో జాతర మొదల నుండి ముగిసిన తరువాత సైతం శానిటేషన్ చేయిస్తామని పేర్కొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందు జాగ్రత్తగా వాగు వద్ద ఈతలో నైపుణ్యం కలిగిన వ్యక్తులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనంతరం శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ మాట్లాడుతూ ఆలయ చైర్మన్ అలెం వెంకటేశ్వర్లు లేవనెత్తిన సమస్యలను జాతరలోపు అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రజా ప్రతినిధులు సైతం సహకరించాలన్నారు. త్వరలోనే కోటిలింగాల జాతరకు ఉన్న సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపుతానన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి అధికంగా నిధులు కేటాయించిందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించి మరొకసారి కెసిఆర్ ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ ధారావత్ మంగీలాల్ నాయక్, కోట మైసమ్మ ఆలయ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, పోలంపల్లి సర్పంచ్ సక్రు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమా శంకర్, దిశా కమిటీ సభ్యులు భానోత్ కుమార్, కోట మైసమ్మ ఆలయ ఈవో వేణుగోపాల చార్యులు, సింగరేణి తాసిల్దార్ తూమాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్లు ఉంది

## – కాంగ్రెస్ పార్టీ సర్పంచులు



**మధిర, ఫిబ్రవరి 13 (మనం న్యూస్):**
మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు విలేకరుల సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం కొంతమంది బి.ఆర్.ఎస్. పార్టీ సర్పంచులు పెట్టినటువంటి ప్రెస్ మీట్ ఏ విధంగా ఉంది అంటే కొండనాలుక మందు వేస్తే ఉండ నాలుకా ఊడింది అన్నట్టు ఉంది. అసెంబ్లీలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సర్పంచుల సమస్యలపై మాట్లాడి సర్పంచుల ఆత్మహత్యలను ఆపాలి అని అడిగితే మధిర మండలంలో సిద్దినేనిగూడెం గ్రామంలో ఏర్పడినటువంటి కొత్త పంచాయతీ సైదేల్లిపురం. కొత్త పంచాయతీలకు నిధులు రాక గ్రామపంచాయతీకి ఇచ్చిన ట్రాక్టర్ కు నెలనెలా. కట్టాల్సిన కిస్తీలను. ప్రభుత్వం కట్టక సర్పంచుల పర్సనల్ అకౌంట్ లాక్ చేయడం చాలా దారుణమని అడగగా సిద్ధినేని గూడెం సర్పంచ్ అసలు సర్పంచులు సమస్యలే లేవు అని చెప్పటం హాస్యాస్పదంగా ఉంది. వాళ్ళ గ్రామపంచాయతీ పరిధిలో గుమస్తాలు జీతం రాక రెండు నెలలు. అసలు రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు నిధులు ఇవ్వక ఎనిమిది నెలలు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వక 16 నెలలు వీటిని అడగటం మరిచిపోయి బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు ముఖ్యమంత్రి ఊకదప్పుడు మాటలు లీనమైపోయి. సైదేల్లిపురం గ్రామ సర్పంచ్ గా అధికార పార్టీ సర్పంచులకు సవాల్ చేసి చెబుతున్నా. నా పర్సనల్ అకౌంట్ లాక్ ఓపెన్ చేయమని గత ఆరు నెలల నుంచి అధికారుల చుట్టూ తిరుగుతున్న మాట మీకు తెలియదా ? గతంలో ఎన్నోసార్లు ప్రెస్ మీట్ పెట్టి సర్పంచుల సమస్యలు,సర్పంచ్లు వ్యక్తిగత అకౌంట్ లాక్ చేయడం తప్పని చెప్పినది మీకు తెలియదా ?ఇది హాస్యాస్పదంగా ఉంది ఇప్పటికైనా బిఆర్ఎస్ సర్పంచులు . పార్టీ నాయకులు మీరు ఎక్కడికి రమ్మంటే అక్కడికి నేను ఆధారాలతో సహా తీసుకొని వస్తాను నిరూపించడానికి నేను సిద్ధం. మీరు సిద్ధమా ! ఈ సమావేశంలో రొంపి మల్ల సర్పంచ్ షేక్ మదర్ ,చిలుకూరు సర్పంచ్ నిడమానూరి సంధ్యా వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు బాప్తిస్టు చర్చి 8వ వార్షికోత్సవం వేడుకకు హాజరైన ప్రముఖ వైద్యులు జిల్లా నాయకులు డా కోట రాంబాబు

**మధిర, ఫిబ్రవరి 13 (మనం న్యూస్):**
మధిర మండలం సిరిపురం గ్రామంలో తెలుగు బాప్తిస్టు చర్చి 8 వ వార్షికోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు జిల్లా నాయకులు డా.కోట రాంబాబు హజరై సంఘస్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ వార్షికోత్సవ వేడుకలను పండుగలా జరుపుకోవడం సంతోషం అని, సంఘస్థులకు, గ్రామ ప్రజల అందరికీ ఆ యేసుప్రభు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో నంద్రు విజయారావు , కనకపూడి మహేష్ , సంఘ కాపరి బెంజిమెన్ , ప్రభాకర్ , రాజేష్ , సునందరావు , ప్రవీణ్ , తదితరులు పాల్గొన్నారు.



# హాత్ సే హాత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయండి

## – కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వనమా గాంధీ

**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :**



ఈనెల 14న భద్రాచలం లో హాత్ సే హాత్ జోడో పాదయాత్రను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంగళ వారం భద్రాచలం శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పోదెం వీరయ్య ఆధ్వర్యంలో భద్రాచలంలో హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు పాదయాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని, అన్నపురెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వనమా గాంధీ పిలుపునిచ్చారు.

# పలు గ్రామాలలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే పాయం

**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :**



మండల కేంద్రంలోని వెంకటాపురం, సింగారం గ్రామాలలో మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పర్యటించరు, ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులను వారి సమస్యలను అడిగి తెలుసుకోగా గ్రామాలకు రోడ్ నిర్మాణం చేపట్టాలని సర్వే చేసిన పోడు భూముల పట్టాలు ఇప్పించాలని, గ్రామాలలో అంతర్గత సీ.సీ. రోడ్డు నిర్మాణం చేపట్టాలని.అర్హత కలిగిన వారికి ఆసరా పింఛన్లు ఇప్పిచాలని.ఆళ్లపల్లి మండల హెడ్ క్వార్టర్ నుంచి వెంకటాపురం, సింగారం గ్రామాలకు త్రీఫేస్ కరెంటు నిర్మాణం చేపట్టాలని మరియు సింగారం గ్రామంలో సుమారు 15 కుటుంబాలకు కరెంటు పోల్స్ ఏర్పాటు చేసి కరెంటు సౌకర్యం కల్పించాలని,సింగారం గ్రామానికి తొట్టిరాళ్ల చెరువు పై లిఫ్ట్ నిర్మాణం చేపట్టి వ్యవసాయ భూములకు సాగునీరు అందించాలని,మిషన్ భగీరథ నీళ్లు గ్రామాలలో రావడం లేదు అని సమస్యలు తెలియజేయగా వెంటనే స్పందించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కరానికి తన వంతు కృషి చేస్తాననీ తెలిపారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ వజ్జా నర్సింహారావు,పాయం సత్యనారాయణ,గోగ్గల భాస్కర్,తెల్లం జనార్దన్,వాసం శ్రీకాంత్,పాయం సూరయ్య,ఉకే యర్రయ్య,ఉల్లోజు భారత్,జోగ రవి,వీరభద్రచారి,వజ్జా సురేందర్,వజ్జా నరేష్,వజ్జా చిరంజీవి,వజ్జా నిలయ్య,తాటి నాగేశ్వరరావు,కిరణ్,జోగ వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# బెజవాడ రవిని పరామర్శించిన ప్రజావైద్యశాల వైద్యులు, నాయకులు

**మధిర టౌన్, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :**



గుండెపోటు గురై అవ్వడం తో హైదరాబాదులోని ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొంది మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగు మాడులోని తన స్వగృహంలో విశ్రాంతి తీసు కొంటున్న సీపీఐ నాయకులు బెజవాడ రవి బాబును పరామర్శించి త్వరగా పూర్తిగా కోలుకోవాలని విషెస్ చెప్పిన మధిర ప్రజావైద్యశాల వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, డాక్టర్ వాసిరెడ్డి సతీష్, టీడీపీ నాయకులు మైనీడి జగన్మోహన్ రావు , వామపక్ష నాయకులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వీరభద్రానికి శ్రద్ధాంజలి ఘటించిన నాయకులు



**మధిర, ఫిబ్రవరి 13 (మనం న్యూస్):**
మధిర మండలానికి చెందిన మహాదేవపురం గ్రామ వాస్తవ్యులు మధిర సొసైటీ మాజీ వైస్ చైర్మన్ భట్టా గోవిందరాజు తండ్రి భట్టా వీరభద్రం మరణించగా వారి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన బిఆర్ఎస్ నాయకులు మొండితోక జయకర్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, మెండెం వెంకయ్య, బాణాల చారి ,రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, టీడీపీ నాయకులు మై నీడు జగన్మోహన్ రావు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## నీలాద్రీశ్వరస్వామి కళ్యాణ మహోత్సవానికి కలెక్టర్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన దేవస్థానం చైర్మన్ వెంకటేశ్వరరావు, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ సులోచన



**ఖమ్మం, ఫిబ్రవరి 13 (మనం బ్యూరో) :**
ఈ నెల 18న మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పెనుబల్లి మండలం నీలాద్రి శ్రీశ్రీశ్రీ నీలాద్రీశ్వరస్వామి వారి దేవస్థానంలో జరిగే కళ్యాణ మహోత్సవానికి విచ్చేయగలరని దేవస్థానం చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, దేవాదయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ ఏ. సులోచన, దేవస్థానం ఇ.ఓ పి.వి. రమణ, సోమవారం సాయంత్రం ఆహ్వాన పత్రికను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్‌కు ఐడిఓసి సమావేశ మందిరంలో అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ను వారు శాలువతో సన్మానించారు. దేవాదాయ శాఖ సిబ్బంది, అర్చకులు ఉన్నారు.

## సీతారామ ప్రాజెక్ట్ కాలువల భూనిర్వాసితులకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లించాలి

### – నిలుపుదల చేసిన రైతుబంధు రైతులకు చెల్లించాలి
### – తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్
### – తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో భూ నిర్వాసితులు కలెక్టరేట్ ఎదుట ధర్నా, వినతి



**ఖమ్మం, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :**
సీతారామ ప్రాజెక్ట్ కాలువల భూ నిర్వాసితులకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందించాలని, ప్రభుత్వం నిలుపుదల చేసిన రైతు బంధు రైతు బ్యాంక్ అకౌంట్లు కు జమచేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.సోమవారం ఖమ్మం జిల్లా కలెక్టరెట్ ఎదుట సీతారామ ప్రాజెక్ట్ కాలువల భూ నిర్వాసితులు ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు భూ నిర్వాసితుల కన్వీనర్ దుగ్గి కష్ణ మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్ కాలువల నిర్మాణం కోసం 2018 లో భూ సేకరణ కోసం భూ సర్వే జరిపి రైతులకు పరిహారం చెల్లించడం కోసం అవార్డు ప్రకటించి నాలుగు సంవత్సరాల పూర్తి అయిన భూ నిర్వాసితులకు పరిహారం ఎకరాకు పది లక్షల ఏభై వేల రూపాయలు నిర్ణయించి నేటి రైతులకు ఇవ్వకుండానే 2019 నుంచి రైతు బంధు కుడా నిలుపుదల చేయడం జరిగింది అని ఇది రైతులకు అన్యాయం చేయడం అన్నారు. తర్వాత రాష్ట్ర ప్రభుత్వం భూమి రిజిస్ట్రేషన్ విలువ పెంచింది అని దానికి అనుగుణంగా ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఎకరాకు ఇరవై ఐదు లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని అన్నారు. సాగు భూముల్లో ఉన్న బావులు బోర్లు పైపులు చెట్లు రిసర్వే చేసి రైతులకు పరిహారం లో అన్యాయం జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ గౌతమ్ కు రైతులు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, జిల్లా నాయకులు చెరకుమల్లి కుటుంబరావు, నిర్వాసితుల సంఘం నాయకులు పాపిరెడ్డి, బాలాజీ పెద్ద ఎత్తున నిర్వాసిత రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో గ్రామ పంచాయితీలు

### – గ్రామాల్లో డ్రైనేజీ అస్తవ్యస్తం
### – ఎండిపోయిన పల్లె ప్రకృతి నర్సరీలు వనాలు
### – గ్రామాల్లో సేకరించని తడి చెత్త పొడి చెత్త
### – అటువైపు తొంగి చూడని అధికారులు





**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** పల్లెలను పట్టుసీమలుగా అభివృద్ధి పరిచేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చు చేసి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, గ్రామాల అభివృద్ధికి పాటుపడుతుంటే.కానీ కొంతమంది అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో క్షేత్రస్థాయిలో అవి అమలు కావట్లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాలని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్న లక్ష్యం నీరుగారుతోంది. తిరుమలాయపాలెం మండలంలోని పాతర్లపాడు వేదుల్ల చెరువు సుద్దవాగు తండా తాళ్లచెరువు కేశవాపురం బాలాజీ నగర్ తండా పలు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వల్ల గ్రామాల అభివృద్ధి తో పాటు నర్సరీలు పల్లె పకృతి వనాలు ఎండిపోతున్నాయి తెలంగాణ ప్రభుత్వం వేసవికాలంలో నర్సరీలో మొక్కలను ఎప్పటికప్పుడు సంరక్షణ సస్యరక్షణ చర్యలు తీసుకుంటూ ఎప్పటికప్పుడు మొక్కలకు నీళ్లు అందిస్తూ వర్షాకాలం వచ్చేవరకు వేసవికాలంలో జాగ్రత్తగా తీసుకోవాల్సిన చర్యలు పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వల్ల నర్సరీలో ఖాళీ సంచులతో మొక్కలు దర్శనమిస్తున్నాయి పంచాయతీ కార్యదర్శులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉంటూ ప్రజలకు సేవలందించాల్సింది పోయి 11 గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయాల తాళాలు తీయకపోవడం శోచనీయం మండల కార్యాలయంలో మీటింగ్లు ఉన్నా లేకపోయినా మీటింగ్లో ఉన్నామంటూ ప్రజలను మభ్యపెడుతు అటవీస్తున్నారు కొందరు కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలు కోర్టుల పనుల నిమిత్తం షూరిటీ సంతకాల కోసం గ్రామపంచాయతీకి వెళ్తే గుమస్తాలతో జమానత్ కాగితాలపై రాయించి రబ్బర్ స్టాంపులతో ముద్రలు వేసి కార్యదర్శ సంతకాలు గుమస్తాలే పెడుతున్నారు. ఇంత జరుగుతున్న ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ గ్రామపంచాయతీలను సందర్శించి కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## యువ క్రికెటర్లకు ఆర్థిక సహాయం



**భద్రాచలం ఫిబ్రవరి 13 (మనం న్యూస్):**
భద్రాచలానికి చెందిన జిమ్ శిక్షకుడు నాగారాజు ఇద్దరు కుమారులు గురు విద్వాన్, శ్రీషి క్రికెట్ ఆటలో మంచి ప్రతిభను కనబరస్తు తమ శిక్షకుడు సుబ్రమణ్యం సారధ్యంలో ఇప్పటికే అండర్ 16 ఆటలో మంచి ప్రతిభను కనబరచినారు. వీరి ప్రతిభను గుర్తించిన ఐటీసి పిఎస్పిడి లో 42 సంవత్సరాలపాటు పనిచేసిన విశ్రాంతి ఉద్యోగి అయిన నిమ్మల రమణ రావ్,పద్మావతి దంపతు లు వీరికి ఆర్థిక సహయం చేయాలని సంకల్పంతో వారు సోమవారం తమ నివాసానికి వారిని పిలిపించి 50,000/- రూపాయల నగదును పట్టణ ప్రముఖులు సంఘ సేవకులు లయన్ గాదె.మాధవరెడ్డి చేతుల మీదుగా అందించారు. వారు భవిష్యత్తులో అండర్ 19 ప్రపంచ కప్ లో ఆడి దేశానికి వన్నె తేవాలని వారిని ఆశీర్వదించారు.నిమ్మల రమణ రావ్ ,ఐటీసి పి ఎస్ పి డి లో 35 సంవత్సరాల పాటు స్పోర్ట్స్ కమిటికి సెక్రెటరి గా పనిచేసారు. వీరికి క్రికెట్ అంటే, ఆడే వారు అంటే చాలా ఇష్టం.అందుకే వీరికి50,000/- రుపాయల సహయం అందించారు.ఈ కార్యక్రమంలో భద్రాచల పట్టణ ప్రముఖులు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చింతల వినోద్ కుమార్, శిక్షకుడు సుబ్రమణ్యం, ఐటిసి రిటైర్మెంట్ ఉద్యోగి భరతచారి, తదితరులు పాల్గొన్నారు.

## కాకరవాయి గ్రామంలో నివాస గృహాలకు రైతుబంధు




**తిరుమలాయపాలెం ఫిబ్రవరి 13 (మనం న్యూస్ ) :**
కాకరవాయి గ్రామానికి చెందిన మాజీ పోలీస్ పట్వారి అయినా ఎర్ర సాని వెంకటరెడ్డి అనే రైతు సుమారు 20 సంవత్సరాల క్రితం వ్యవసాయ భూమిని ఇళ్ల స్థలాల కొరకు కాకరవాయి గ్రామస్తులకు విక్రయించినారు.అదే గ్రామానికి చెందిన ప్రజలు నివాస గృహాలను ఏర్పాటు చేసుకొని నివాసం ఉంటున్నారు కానీ కొంతమంది గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆ స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి ఇంటి నెంబర్లు విద్యుత్తు మీటర్ నెంబర్లు ఇంటి పనులు నీటి పనులు చెల్లించుకుంటూ వస్తూ ఉన్నవారికి అదే రెవెన్యూ సర్వేనెంబర్ లో వ్యవసాయ భూమి నిమిత్తం తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ కానుంచి రైతుబంధు డబ్బులు సంబంధిత యజమానికి జమవుతున్నాయి. గతంలో పనిచేసిన రెవెన్యూ అధికారులు మాత్రం మామల మత్తులో మునిగి ఆ విషయాన్ని పక్కన పెట్టారు ఇప్పటికే సుమారు 20 ఎకరాల రెవెన్యూ పరిధిలో ఇంటి స్థలాలకు రైతుబంధు డబ్బులు జమ అయినట్లు సమాచారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ భూములతో పాటు వ్యక్తిగత భూములను సర్వే చేయమని అధికారులకు ఆదేశాలు దారి చేసిన పట్టించుకోకపోవడం శోచనీయం వ్యవసాయ శాఖ అధికారులు సైతం రైతుబంధు సంబంధించిన భూములను ఆన్లైన్ చేయటంలో నిర్లక్ష్యంతెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక విషయంలో నిర్లక్ష్యం చూపిస్తున్న విషయం అందరికి తెలిసిందేఇప్పటికైనా ఇలాంటి విషయాలు మండల గ్రామ పంచాయతీ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోకుంటే రాష్ట్ర ఖజానాకు భారీ గండి పడే అవకాశం ఉన్నది.

## కావ్య హాస్పిటల్ మొదటి యానివర్స్ డే సందర్భంగా రోగులకు ఉచిత వైద్య సేవలు



**ఖమ్మం, ఫిబ్రవరి 13 (మనం న్యూస్ ) :**

ఖమ్మం నగరంలోని కావ్య హాస్పిటల్ తొలి వార్షికోత్సవం ఘనంగా జరిగినది . ఈ వార్షికోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో ఉచిత ఫైబ్రో స్కాన్ హెల్త్ ప్రొఫైల్ ను ఉచితంగా చేశారు . కావ్య హాస్పిటల్ సిఇఓ డా. కావ్యచంద్ యాలమూడి 300 మంది రోగులకు ఉచిత కన్సల్టేషన్ మరియు వైద్య సేవలు అందించారు . ఈ కార్యక్రమంలో హాస్పిటల్ చైర్మన్ రవీందర్ యాలమూడి , ప్రసూన పారుపల్లి , సిబ్బంది పాల్గొన్నారు . నగర ప్రముఖులు, ప్రముఖ వైద్యులు పాల్గొని డా. కావ్యచందు అభినందనలు తెలిపారు .

# తెలంగాణ సమగ్రాభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**– హామీల అమలులో కేసీఆర్ వైఫల్యం**
**– కాకి లెక్కలకే పరిమితమైన బడ్జెట్**
**– ప్రజలారా గమనించండి**
**– బిజెపి జిల్లా అధ్యక్షులు ఒద్దిరాజు రామచందర్ రావు**



**పెద్దవంగర, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** తెలంగాణ ప్రజల సమగ్ర అభివృద్ధి బిజెపి ప్రభుత్వ ఏర్పాటుతోనే సాధ్యమవుతుందని మహబూబాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు ఒద్దిరాజు రామచందర్ రావు అన్నారు. సోమవారం మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో జిల్లా ఉపాధ్యక్షులు మరియు శక్తి కేంద్రం ఇన్చార్జి రంగు రాము అధ్యక్షతన ప్రజాగోషబిజెపి భరోసా పేరుతో స్ట్రీట్ కార్నర్ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వద్దిరాజు రామచంద్రరావు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కేసీఆర్ ప్రభుత్వం ఏ ఒక్కటి నెరవేర్చలేదని, హామీలన్నీ నీటి మూటలుగానే మిగిలిపోయాయని, ఈ పగటివేషగాని మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని కెసిఆర్ ప్రభుత్వం పై దుయ్యబట్టారు, ప్రజలలో చైతన్యం రావడం వల్ల కేసీఆర్ ప్రభుత్వం వైఫల్యం చెందడంతో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీపై అనుచిత వాక్యాలను చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని, కానీ ప్రధానమంత్రి మోడీ మరియు కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై ఎలాంటి వివక్ష లేకుండా ఇటీవల ప్రకటించిన బడ్జెట్ లో 40 వేల కోట్ల రూపాయలను ప్రకటించడం తెలంగాణ అభివృద్ధికి నిదర్శనమని అన్నారు, రాష్ట్ర అభివృద్ధి కేవలం ఒక్క బిజెపితోనే సాధ్యమవుతుందని రానున్న రోజులలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేయాలని ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో పాల్గొనాలని బిఆర్ఎస్ ప్రభుత్వ నాయకులు చేస్తున్న అవినీతి అరాచకాలపై ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య, మండల అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్, జిల్లా కార్యదర్శి సాయిని ఝాన్సీ, నాయకులు కొలుపుల శంకర్, పల్లె కుమార్ జలగం ఆనంద్, సాయిని రవి, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధ్యం



**తొర్రూరు, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** ప్రజా గోస-బీజేపి భరోసా యాత్ర లో బాగంగా ఈ రోజు తొర్రూర్ మండలం అమ్మాపురం గ్రామంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.స్థానిక శివాజీ చౌక్ వద్ద శక్తి కేంద్రం ఇంఛార్జి గుండా సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో బీజేపీ తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్ సభాధ్యక్షత వహించగా బీజేపీ మానుకోట జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసిఆర్ సర్కారు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎత్తి చూపడం కోసం బీజేపీ ఈ ప్రజా గోస-బీజేపి భరోసా స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 11వేల స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.కేసిఆర్ ఎన్నికల్లో హామీల మీద హామీలను ఇచ్చి వాటిని నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెంది ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారని దానిని అధిగమించడానికి కేంద్ర ప్రభుత్వం పై, ప్రధాని నరేంద్ర మోడీ గారి పై అనుచిత వ్యాఖ్యలను చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నారు అని తెలిపారు.రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారు ఎలాంటి వివక్ష లేకుండా అధిక శాతం నిధులు విడుదల చేయడం జరిగింది అని, ఇటీవల ప్రకటించిన బడ్జెట్లో నలబై వేల కోట్ల రూపాయలు కేటాయించారు అని, తెలంగాణ సమగ్రాభివృద్ధి కేవలం బీజేపీ తోనే సాధ్యం అవుతుంది అని తెలిపారు.రాష్ట్రంలో అమలయ్యే ప్రతీ సంక్షేమ పథకం లో కేంద్ర ప్రభుత్వం వాటా సింహ భాగం ఉందని తెలిపారు. ఈసమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య, రాష్ట్ర నాయకులు లేగా రాం మోహన్ రెడ్డి, పాకనాటి ధామోధర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రచ్చ కుమార్,మోడెపల్లి సోమన్న, పల్లె కుమార్, నాయకులు కొమ్ము రాము,సిరిపాటి రాజేందర్,డొనుక శ్రీరాములు, సిరిపాటి శివాజీ,కిన్నెర యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**– పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్విడుదల చేయాలి**
**– పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్**



**కురవి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** కురవి మండలం పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే రెడ్యానాయక్ కు ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చే 8 సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు విద్యారంగ సమస్యలు పట్టించుకోకుండా పక్కదారి పట్టించిన పరిస్థితి రోజు తెలంగాణ రాష్ట్రంలో కనబడతా ఉంది మొన్న జరిగిన తెలంగాణ రాష్ట్రఅసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో విద్య రంగానికి 30 శాతం నిధులు కేటాయించకుండా తక్కువ నిధులు కేటాయించడం అనేది చాలా బాధాకరం ఇప్పటికైనా ఆలోచించి ప్రత్యేకంగా విద్యారంగానికి ఎక్కువ శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలని పెరిగిన ధరలకు అనుకూలంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే 5000 కోట్లను విడుదల చేయాలని హాస్టల్స్ సొంత భవనాలు ఏర్పాటు చేయాలి అన్ని రంగాల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలి, విద్యార్థులకు అధిక నిధులు కేటాయించి నాణ్యతమైన భోజనం అందించాలని, విద్యార్థుల సంఖ్యకు సరిపడా టాయిలెట్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. విద్య రంగానికి 30 శాతం నిధులు కేటాయించకపోతే పిడిఎస్యు మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వినోద్, భద్రాజి, మహేష్, బిచ్చు, తదితరులు పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్



## తహశీల్దార్కు వినతి పత్రం అందించిన మత్స్యకార సంఘం

**పెద్దవంగర, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** మత్స్య కారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకై తహసిల్దార్ రమేష్ బాబుకు వినతి పత్రం బొమ్మకల్లు మత్స్యకార సంఘం సభ్యులు అందించారు, సోమవారం రోజున మండలంలోని బొమ్మకల్లు గ్రామానికి చెందిన మత్స్యకార సభ్యులు ఎమ్మార్వోకు వారి యొక్క సమస్యలకు పరిష్కార మార్గాలను, ఉపాధిని కల్పించాలని, గత ఐదు సంవత్సరాలుగా చెరువులు కుంటలు నిండుకుండలను తలపించడం వలన చెరువులలో చేపలు పట్టడానికి వీలు లేకుండా పోతుందని, చేపలు పడుతూ బ్రతుకు కొనసాగిస్తున్న మాకు పట్టే వీలు లేక ఉపాధిని కోల్పోతున్నామని దయచేసి చెరువుల నుండి నీటిని విడుదల చేయాలని, మా ముదిరాజ్ మత్స్యకార సభ్యులకు ఉపాధిని కల్పించే విధంగా వెసులుబాటును కల్పించాలని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో పిట్టల యాకయ్య, ఉపేందర్, హరీష్, యాకయ్య, వీరేష్, రమేష్, వెంకన్న, చంద్రయ్య, ముత్తయ్య తదితరులు ఉన్నారు.



## ఆధ్యాత్మికత ఉట్టి పడేలా జాతర ఏర్పాట్లు

**– భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగవద్దు**

**కురవి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** మహాశివరాత్రి సందర్భంగా.శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు జాతర సమీక్ష సమావేశం లో డోర్నకల్ నియోజకవర్గ ఆధ్యాత్మిక వైతాళికులు గౌరవ శాసనసభ్యులు శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ గారు.నేడు కురవి మండల కేంద్రము నాగుమయ్య గుడి ప్రాంగణంలో జాతర ఏర్పాట్లపై జరిగిన సమావేశం.అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులకు దిశా నిర్దేశం..ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి, బి ఆర్ ఎస్ మండలం పార్టీ అధ్యక్షులు. తోట లాలయ్య,బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్, వైస్ ఎంపిపి దొంగలి నర్సయ్య యాదవ్,సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ రామునాయక్,మాజీ చైర్మన్ రాజు ఆలయ కమిటీ ధర్మకర్తమండలి సభ్యులు ఆలయ సిబ్బంది, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు,బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## రచయిత్రి కందాల శోభారాణి మరణం సాహితీ లోకానికి తీరని లోటు

**తొర్రూరు, ఫిబ్రవరి 13 (మనం న్యూస్) :** తెలుగు విభాగం అధ్యాపకురాలు ప్రముఖ స్త్రీవాద రచయిత్రి డాక్టర్ కందాల శోభారాణి మరణం తెలుగు సాహితీ లోకానికి తీరని లోటని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజేశము, జిల్లా అధ్యక్షులు ఇమ్మడి రాంబాబు అన్నారు.వారి మరణం పట్ల తమ సంఘం ఆధ్వర్యంలో సంతాపం ప్రకటించినట్లు తెలిపారు. రచయిత్రిగా గుర్తింపు పొంది అనేక పత్రికలలో తెలుగు సాహిత్య విమర్శ స్త్రీల కృషి అనే అంశంపై డాక్టరేట్ సాధించారని ,తెలుగు సాహిత్యంలో స్త్రీవాద విమర్శకులు అనే వ్యాస సంపుటి ప్రచురించడమే కాకుండా నిరంతరం అధ్యయనం, పరిశోధన, హక్కుల ఉద్యమంలో వివిధ సాహిత్య సంస్థలతో ఆత్మీయ అనుబంధం కలిగిన ప్రముఖ వ్యక్తి అని, ఆమె ప్రచురించిన పలు పుస్తకాలు ప్రతి ఒక్కరిని ఆలోచింపజేస్తాయని సతీష్ రెడ్డి, రాజేషము ఇమ్మడి రాంబాబు లు అన్నారు వారి మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నట్లు వారు పేర్కొన్నారు.

# మూఢ నమ్మకాలను నమ్మొద్దు

## – ఎంపీయుపిఎస్ సూదనపల్లిలో మూఢనమ్మకాలపై సీరోల్ పోలీసుల అవగాహన : సీరోల్ ఎస్ఐ లావుడ్య నరేష్

**కురవి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్)** : మాంత్రిక తాంత్రిక పూజలతో క్షుద్ర పూజలను, మూఢనమ్మకాలను ఎవరు నమ్మవద్దని సీరోల్ ఎస్ఐ లావుడ్య నరేష్ నాయక్ పేర్కొన్నారు.సోమవారం మండలలోని సుధానపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో సిరోల్ పోలీసుల ఆధ్వర్యంలో మూఢనమ్మకాలపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీరోల్ ఎస్సై లావుడ్య నరేష్ మాట్లాడుతూ గ్రామంలో ఆకతాయిలు చేసే పనులకు విద్యార్థులు భయపడకూడదని, ధైర్యంగా వాటిని ఎదుర్కోవడానికి కృషి చేయాలని మూఢనమ్మకాలు, చేతబడులు, లాంటివి ఉండవని మనల్ని భయపట్టించడానికి ఆకతాయిలు అలా చేస్తారని విద్యార్థులను ఉద్దేశించి వారిలో మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు ధరావత్ వెంకన్నఅధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ , సిరోల్ పోలీస్ కానిస్టేబుల్



మహిపాల్ , సిబ్బంది, గ్రామ పెద్దలు గాండ్ల లింగయ్య, ఉపాధ్యాయులు చిన్నం .ప్రదీప్ కుమార్, జి. మాధవరావు, ఎండి .అంజద్ పాషా, బి .విజయ్, బి. సంధ్యారాణి, బి.తాతారావు, ఎస్కే. అస్మత్ పాషా మరియు అంగన్వాడీ టీచర్లు జ్యోతి, నాగేంద్ర లు విద్యార్థినీ విద్యార్థులను పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తితో ఉన్నతంగా ఎదగాలి

## – స్మార్ట్ కిడ్జ్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ లో సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్
## – క్రీడా సంబురాల్లో ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు

**ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 13(మనం న్యూస్) :** విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో ఉన్నతంగా ఎదగాలని సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్ తెలిపారు.స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సోమవారం స్పోర్ట్స్ మీట్ ను ఆయన ప్రారంభించారు.తోలుత విద్యార్థుల గౌరవ వందనాన్ని సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య లు స్వీకరించారు.క్రీడల ప్రారంభ సూచికంగా గాలిలోకి బెలూన్లు ను ఎగురవేశారు. స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవంలో సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్ మాట్లాడుతూ క్రీడలతో శారీరక, మానసిక దారుఢ్యం పెరుగుతుందన్నారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ను ఎదగాలని కోరారు.స్మార్ట్ కిడ్జ్ పాఠశాల విద్యార్థులను అన్ని అంశాలలో తీర్చిదిద్దడం అభినందనీయం అన్నారు.పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో అన్ని తరగతుల విద్యార్థులను చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతికం, సైన్స్ ఎక్స్పో , ఒలింపియాడ్ లు , పర్వదిన ఉత్సవాలు తదితర అన్ని అంశాలలో ఎదిగేలా ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, ప్రిన్సిపాల్ విజయకుమారి,పిఇటి క్రాంతి కిరణ్, ఉపాధ్యాయులు







పాల్గొన్నారు.అనంతరం విద్యార్థులకు వివిధ అంశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. కబడ్డీ, కోకో, రన్నింగ్, మ్యూజికల్ చైర్, హర్డిల్స్, స్పూన్ లెమన్ గేమ్,టెన్ని కాయిడ్, షటిల్ తదితర వివిధ రకాల పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మంగళవారం సాయంత్రం వరకు ఈ పోటీలను నిర్వహించిన అనంతరం నగర మేయర్ పూనకొల్లు నీరజ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణచైతన్య తెలియజేశారు.

# రేవంత్‌రెడ్డికి ఘనస్వాగతం..

(మొదటి పేజీతరువాయి)

రాజశేఖర్ రెడ్డి కేంద్రంలో సోనియా గాంధీ ప్రజలకు ఉపయోగపడే పథకాలను ఇప్పుడు ప్రభుత్వాలు పేర్లు మార్చి ప్రజల్లోకి తీసుకొస్తున్నారు తప్ప వారు కొత్తగా చేసింది ఏమీ లేదని ప్రజలకు తెలియజేశారు.

**పాదయాత్రలో పాల్గొన్న సిపిఐ పార్టీ నాయకులు :**
టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న హాథ్ సే హాథ్ జూడో యాత్రలో భాగంగా పినపాక నియోజకవర్గం అశ్వాపురం మండల చేరుకున్న తర్వాత రేవంత్ రెడ్డి తో పాటు సిపిఐ పార్టీ నాయకులు పాదయాత్రలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు. తదుపరి అశ్వాపురానికి సంబంధించిన బిఆర్ఎస్ పార్టీ ఉపసర్పంచ్ బుక్యా చందు రేవంత్ రెడ్డిని కలిసి పాదయాత్ర జయప్రదం కావాలని ఆకాంక్షించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోడు భూముల పట్టాల జారీ

దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టాల జారీ చేయనున్నట్లు ఆయన అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక
సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, జెడ్పి సిఇఓ వి.వి. అప్పారావు, డిఆర్డీఓ విద్యాచందన, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ చట్టాలపై అవగాహన

## – చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి

**తొర్రూరు, ఫిబ్రవరి 13 (మనం న్యూస్)** : తొర్రూర్ మున్సిపల్ పాలకవర్గం ఖమ్మంలో నిర్వహిస్తున్న మున్సిపల్ చట్టాలపై ఖమ్మంలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరానికి తొర్రూర్ మున్సిపల్ పాలకవర్గం హాజరయ్యామని అన్నారు.. ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ చట్టాలపై అవగాహన శిక్షణ శిబిరం కు హాజరైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. మున్సిపల్ చట్టాలపై శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేయడం వలన కౌన్సిలర్లందరికీ చట్టంపై అవగాహన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఏన్నమనేని శ్రీనివాసరావు. కౌన్సిలర్లు భూసాని రాము. తూనం రోజా. సంగీత రవి. యమునా జంప. సునీత జై సింగ్. గజానంద్. అలివేలు. దొంగరి రేవతి శంకర్. నాగజ్యోతి నాగరాజు. గుగులోత్ శంకర్. కొలుపుల శంకర్. మాధవి అనిల్. పాల్గొన్నారు.

# అదృశ్యమైన మహిళ మృత్యువాత

**పెద్దవంగర, ఫిబ్రవరి 13 (మనం న్యూస్)** : అదృశ్యమైన మహిళ మృత్యువాత పడ్డారు, మండలంలోని చిన్నవంగర గ్రామానికి చెందిన ఓ మహిళ గత రెండు రోజులుగా అదృశ్యమై సోమవారం రోజున గంట్లకుంట గ్రామ సమీపంలో ఉన్న ఎస్సారెస్పీ కాలువలో మృతదేహం ఆచూకీ లభించింది, విషయం తెలుసుకున్న స్థానిక ఏఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.



# దారవత్ తండలో ఎక్సైజ్ అధికారుల దాడులు

**మరిపెడ, ఫిబ్రవరి 13 (మనం న్యూస్)** : తొర్రూరు ప్రొఫెషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మరిపెడ మండలం దారావతు తండ తో పులతాండ పరిసర ప్రదేశాల లో సోమవారం దాడులు జరిపారు. ఈ క్రమంలో 50 కేజీల నల్ల బెల్లం, 25 లీటర్ల నాటు సారాయి 5 కిలోల పట్టికను జప్తు చేసినట్లు ఎక్సయిజ్ అధికారులు వెల్లడించారు. సుమారు 1500 లీటర్ల బెల్లపు పానకమును కూడా గుర్తించి ధ్వంసం చేసి ఐదు కేసులు నమోదు చేసి ఐదుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడులల్లో స్టేట్ టాస్క్ ఫోర్స్ సీఐ లతీఫ్, ఎస్ఐలు శ్రీనివాసులు, మధు, రజిత, ఎక్సైజ్ స్టేషన్ వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ విభాగపు సిబ్బంది, డిటిఎఫ్ జనగాం సిబ్బంది పాల్గొన్నారు



# కురవి వీరన్నని దర్శించుకున్న ఈఆర్సీ చైర్మన్, అధికారులు

**కురవి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్)** : తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచిన గిరిజన ఆరాధ్య దైవంగా కోరిన కోరికలు తీర్చే కురివిరన్నగా పేరుగాంచిన భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వారిని విద్యుత్ శాఖ ఈఆర్సి చైర్మన్ కామా డైరెక్టర్లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేసి స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి జ్ఞాపకార్థాన్ని అందజేశారు. కొరివిరభద్ర స్వామిని దర్శించుకున్న వారిలో ఈ ఆర్ సి చైర్మన్ తన్నీరు శ్రీరంగరావు, ఈఆర్సీ సభ్యులు మనోహర్ రాజు, ఎన్ పి డి సి ఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ మోహన్ రెడ్డి,ఎస్ ఈ నరేష్, డి ఈ విజయ్ కుమార్,ఏ డి ఈ నంద రాథోడ్, రమేష్,ఏ ఈ శారదా, జయప్రకాశ్, జంపిరావు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



